ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 28, మార్చి 2025 16 పేజీలు




## సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ లోకేష్‌కుమార్

16వ పేజీలో...

---

- మృతుల పక్షాన ప్రజాసంఘాలు ఆందోళన
- ఘటనకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఇరువురి మృతితో భద్రాద్రిలో విషాదఛాయలు
- మృత్యువును జయించిన మూగజీవాలు
- శ్రీపతి శ్రీనివాస్ అలియాస్ మౌలానాది ఆది నుంచి నేరచరిత్రే
- సోషల్‌మీడియా సాక్షిగా భుజాలు తడుముకుంటున్న పంచాయతీ ఈవో
- ఒక్క తప్పుతో భద్రాద్రి అభివృద్ధే సందిగ్ధం
- జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసు శాఖ
- రెండు రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు




కొనసాగుతున్న సహాయక చర్యలు

పడిశాల ఉపేందర్(ఫైల్ ఫోటో)

మృతుడు కామేష్

# భద్రాద్రిలో.. ఉద్రిక్తత



ఆందోళన చేస్తున్న దృశ్యం..

2వ పేజీలో...

## ఆందోళనతో అట్టుడుకిన జాతీయ రహదారి

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన భద్రాచలంలో భవనం కుప్ప కూలిన సంఘటన గురువారం ఉద్రిక్తతకు దారితీసింది. బుధవారం భద్రాచలం స్థానిక సూపర్‌బజార్ సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం కుప్పకూలి ఇరువురు సుతారి మేస్త్రీల మరణానికి కారణమైన సంఘటన విధితమే. ఇట్టి సంఘటనకు

---

## ఈ ఏడాది మార్కెట్‌కు.. పోటెత్తిన మిర్చి



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** ఈ సంవత్సరం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఎండుమిర్చి వెల్లువ లా పోటెత్తింది... కానీ ధరలు మాత్రం మిర్చి రైతులను అప్పుల పాలు చేశాయి... గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఐదు లక్షల 87 వేల మిర్చి బస్తాలు అధికంగా వచ్చాయి.... ఈ సంవత్సరం 22 లక్షల 82 వేల మిర్చి బస్తాలు రాగా,... గత సంవత్సరం, 16 లక్షల 95 వేల బస్తాలు మాత్రమే వచ్చాయి ... గత ఏడాది మిర్చి క్వింటాకి 22 వేల నుంచి 24 వేల వరకు రైతుకు ధర లభించింది... ఈ సంవత్సరం క్వింటాకు 13 వేల నుంచి 15 వేల లోపే ధర పలికింది... అందుకే రైతు అప్పుల పాలయ్యాడు... కాగా ఈ సంవత్సరం మార్కెట్ ఆదాయం 30 కోట్లు రూపాయలు వచ్చింది.



9 లో..

- రైతులను అప్పుల పాలు చేసిన ధరల తగ్గుదల
- మార్కెట్ ఆదాయం మాత్రం రూ . 30 కోట్లు
- ఇప్పటికే 22 లక్షల 82 వేల బస్తాలు వచ్చాయి
- గత ఏడాది కంటే 5 లక్షల 87 బస్తాలు అధికం

---

## ధాన్యం కొనుగోళ్లు.. పకడ్బందీగా నిర్వహించాలి



కలెక్టర్ జితేష్ వి పాటిల్

5వ పేజీలో...



12వ పేజీలో...

## ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం నగరంలో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన కలెక్టర్

# భద్రాద్రిలో ఉద్రిక్తత







(మొదటి పేజీ తరువాయి..)

బాధ్యులైన గృహయజమానులు శ్రీపతి శ్రీనివాస్ అలియాస్ మౌలానా, శ్రీపతి శ్రీరామస్వాతిలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇట్టి అక్రమ నిర్మాణానికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ, సీపీయం, బీఆర్ఎస్, ప్రజాసంఘాలు, నుంచి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మృతుల కుటుంబసభ్యులతో కలిసి భద్రాచలం చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మృతులకు రూ.50లక్షలు నగదు, కుటుంబలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి ఆందోళనతో జాతీయ రహదారిపై భారీ స్థాయిలో వాహనాలు నిలిచిపోయాయి. ఒక పక్కన ఎండ తీవ్రతతోను, మరోపక్క ప్రజాసంఘాల ఆందోళనతోను, ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇట్టి సంఘటన గురించి సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ ఆదేశానుసారం స్థానిక పోలీసులు ఆందోళన ప్రదేశానికి చేరుకుని బాధిత కుటుంబాలు, ప్రజాసంఘాలతో చర్చలు జరిపి, వారి యొక్క డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని, ఉన్నతాధికారులతో హామీ ఇప్పించిన బాధిత కుటుంబాలు శాంతించకపోవడంతో అక్కడి నుంచి ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

### -మృత్యువును జయించిన మూగజీవాలు

బుధవారం భద్రాచలంలో కుప్పకూలిన భవనం యజమానికు చెందిన పెంపుడు కుక్కలు ప్రమాద సమయంలో ఆ భవనంలోనే ఉన్నాయి. ఇట్టి విషయాన్ని ప్రభాతవార్త వెలుగులోకి తీసుకురావడంతో సంబంధిత పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీపీయూ సభ్యులు ఎలిపే ఉదయ్‌కుమార్, జంతు ప్రేమికుడు వెల్డింగ్‌రెడ్డి సహకారంతో సంఘటన స్థలానికి చేరుకుని మూగజీవాలైన మిఠాయి (జర్మన్ షెఫర్డ్), రాము (డాబర్‌మెన్ క్రాస్‌బ్రీడ్) అను రెండింటిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇంతటి ఘోర ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడిన మూగజీవులకు మృత్యుంజయులని పలువురు అభివర్ణించారు.

### -శ్రీపతి శ్రీనివాస్ అలియాస్ మౌలానాది ఆది నుంచి నేరచరిత్రే

బుధవారం జరిగిన ఆరు అంతస్తుల భవనం కుప్పకూలిన సంఘటనకు సంబంధించిన యజమాని అయిన శ్రీపతి శ్రీనివాస్ గురించి ప్రభాతవార్త సేకరించిన వివరాలు అత్యంత ఆశ్చర్యకరాన్ని కలిగిస్తున్నాయి. సుమారు గత 20 సంవత్సరాల క్రితం వరకు భద్రాచలంలో మౌలానాగా విద్యార్థి దశ నుంచి నివసించిన వ్యక్తి సుమారు మూడు సంవత్సరాల క్రితం నుంచే మతం మార్చుకుని శ్రీపతి శ్రీనివాస్‌గా ప్రత్యక్షం కావడం ఆశ్చర్యం కలుగుతుంది. గతంలో భద్రాచలం సమీపంలో (ప్రస్తుతం ఆంధ్రాలో కలిసిన ఎటపాక నందు) పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగం నిర్వహించేవాడని, అదేవిధంగా తాను ఒక డాక్టర్‌గా పరిచయం చేసుకుంటూ పట్టణానికి చెందిన ఒక యువతిని వివాహం చేసుకున్నాడని తెలిసింది. అంతేకాకుండా ఇరువురి మధ్య మనుస్పర్ధలు తలెత్తడంతో స్థానిక భద్రాచలం పోలీసు స్టేషన్‌లో కేసులు కూడా నమోదు అయినట్లు సమాచారం. అనంతరం ఆర్థిక పరమైన, చట్టపరమైన ఇబ్బందులతో భద్రాచలం నుంచి అదృశ్యమై మౌలానా మరలా శ్రీపతి శ్రీనివాస్‌గా ఆధ్యాత్మిక గురువుగా ప్రత్యక్షం అయ్యి శ్రీవిజయకనకదుర్గా భవాని దేవస్థానం -భద్రాద్రి భవాని, శ్రీశ్రీశ్రీపతి నేషనల్ ట్రస్ట్ నిర్వహకుడిగా కొనసాగుతున్నాడు. ఇతని చరిత్రపై పోలీసు శాఖ ఇప్పటికే పూర్తి సమాచారం సేకరించినట్లు వినికిడి. ఇంతటి నేరచరిత్ర కలిగిన వ్యక్తి భవన నిర్మాణం సమయంలో అనేకమందిని సామ, ధాన, దండోపాయాలతో లొంగదీసుకున్నట్లు సమాచారం. దానికి లొంగని వారిపై బెదిరింపు ధోరణి కూడా ప్రదర్శించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఒక ప్రత్యేక పథకం ప్రకారమే వివిధ ట్రస్ట్‌ల నుంచి విరాళాలు సేకరించడం కొరకు ఈ భవన నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### -సోషల్‌మీడియా సాక్షిగా భుజాలు తడుముకుంటున్న పంచాయతీ ఈవో ?

వేగంగా దినదినాభివృద్ధి చెందుతున్న భద్రాచలం పట్టణంలో ఏజెన్సీ చట్టాలే కొంతమంది అధికారులకు కల్పవృక్షాలుగా మారాయి. చట్టాలను కాపాడాల్సిన అధికారులే నిబంధనలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అయితే బుధవారం జరిగిన సంఘటనలో పూర్తి బాధ్యత వహించాల్సిన గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ ప్రవర్తన దొంగనే దొంగ దొంగ అన్నట్లుగా ఉందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. అక్రమ భవన నిర్మాణాలను అడ్డుకుని చట్టపరమైన చర్యలను తీసుకోవాల్సిన అధికారి కేవలం నామమాత్రపు నోటీసులు చేతులు దులుపుకున్నారంటే దాని ఆంతర్యం ఏమిటని గిరిజన సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది చాలదన్నట్లుగా తన అనుకూలమైన అనేకమంది వ్యక్తులతో అక్రమ భవన నిర్మాణదారుడైన శ్రీపతి శ్రీనివాస్‌ను భవన నిర్మాణ సమయంలో తానే స్వయంగా వెళ్ళి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని తీవ్ర పదజాలంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన వీడియోను వైరల్ చేస్తున్నారు. అంతేకాకుండా ది.24.07.2024న భవన నిర్మాణాన్ని నిలుపుదల చేయమని అనుమతి పత్రాలు సమర్పించాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటానని, హెచ్చరిస్తూ నోటీసు పత్రాన్ని సైతం సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇది చూసి అనేకమంది ఈవో తప్పేమి లేదని, అతను హెచ్చరించిన నిర్మాణం అక్రమంగా నిర్మించాడని, శ్రీపతి శ్రీనివాస్ మీదకు ఇట్టి విషయాన్ని మలిచే ప్రయత్నం చేస్తున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. అసలు మీడియా సాక్షిగా హెచ్చరికలు జారీ చేసి, లిఖితపూర్వకంగా నోటీసులు జారీ చేసి 8 నెలలు గడిచినా అక్రమ భవన నిర్మాణం కొనసాగుతూనే ఉంది అంటే ఈ పంచాయతీ ఈవోకు చట్టం తెలియదా ..? లేకా అధికారాలు తెలియవా ..? లేదా అధికార పార్టీ ఒత్తిళ్ళ ..? లేదా ఆర్థిక ప్రలోభాలకు లోనయ్యాడా ..? ఏ కారణం చేత చర్యలు తీసుకోకుండా ఘోరం జరిగిన తరువాత తన తప్పేమి లేదు అన్నట్లుగా భుజాలు తడుముకుంటున్నాడని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇట్టి సంఘటనకు పూర్తి బాధ్యత పంచాయతీ ఈవోదేనని, ఇతనిపై కఠినమైన చర్యలు తీసుకుంటేనే రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పూర్తి దర్యాప్తు చేసి చర్యలు తీసుకుని ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం నిలుపుకోవాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

### -ఒక తప్పుతో భద్రాద్రి అభివృద్ధే సందిగ్ధం

బుధవారం జరిగిన సంఘటనతో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా అనేక చోట్ల నిర్మాణంలో ఉన్న భవనాల యజమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒక వ్యక్తి నిర్లక్ష్యంగా, లోపబూయిష్టంగా నిర్మించిన భవనం కుప్పకూలడంతో ఈ ప్రభావం ప్రతి నూతన భవన నిర్మాణాలపై పడుతుందని , ఈ ఒక్కడి వలన భద్రాచలం అభివృద్ధి సందిగ్ధంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం పట్టణంలో గృహ నిర్మాణాలకు ఏజెన్సీ చట్టాల రీత్యా ప్రభుత్వ అనుమతులు లభించడం కష్టం. పట్టణంలో ఉన్న సుమారు 90 శాతం గృహాలకు నేటికి ఎటువంటి అనుమతులు లేవు అన్నది జగమెరిగిన సత్యం. అయితే గృహ అవసరాలకు నిర్మించుకునే నిర్మాణాలపై ఆది నుంచి ఇటు గిరిజన సంఘాలు కానీ, అటు ప్రభుత్వ అధికారులు కానీ పట్టీ పట్టనట్లు సహకరిస్తూనే ఉన్నారు. వ్యాపార సముదాయాలకు నిర్మించే బహుళ అంతస్తుల నిర్మాణాల్లో మాత్రమే గిరిజన సంఘాలు ఆందోళన చేస్తూ వస్తున్నాయి. నేడు ఇటు గృహ, వ్యాపార సముదాయాలకు సంబంధించి సుమారు 500ల వరకు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇట్టి నిర్మాణాలన్నింటిపై అధికారులు ఏ నిమిషం ఎటువంటి చర్యలకు పూనుకుంటారో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో భద్రాద్రి అభివృద్ధి సందిగ్ధంలో పడినట్లేనని పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు.

### -కలెక్టర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

భవన నిర్మాణం కుప్పకూలిన సంఘటనలో ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీ సహాయ కార్యక్రమాలు చేపట్టి కొనసాగిస్తూనే ఉన్నారు. సమీప ప్రజల నుంచి, బాధితుల కుటుంబసభ్యుల నుండి భవనం శిథిలాల కింద ఎంతమంది క్షతగాత్రులు ఉన్నారో సమాచారం సరిగ్గా లేకపోవడంతో శిథిలాల కింద పూర్తిస్థాయిల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. దీని కోసం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను, సింగిరేణి రిస్క్యూ టీం బృందాలను, అగ్నిమాపక శాఖతో పాటు పోలీసు శాఖ స్పెషల్ పార్టీ బలగాలు సుమారు 70మందితో శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు గురువారం రాత్రి 9 గంటల వరకు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ శిథిలాల కింద నుంచి బుధవారం అర్ధరాత్రి సుమారు 1.30 నిమిషాల సమయంలో చల్లా కామేశ్వరరావు (40) కొన ఊపిరితో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు బయటకు తీసుకురావడం జరిగింది. అప్పటికే కొన ఊపిరితో ఉన్న కామేశ్వరరావును హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. అయినా అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి మృతిచెందడం జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు. అదేవిధంగా కొనసాగుతున్న సహాయక చర్యల్లో మరొక సుతారీ మేస్త్రీ అయిన పడిశాల ఉపేందర్ శిథిలాల కింద మృతిచెందినట్లు అధికారులు అంచనాకు వచ్చినట్లు తెలిసింది. కానీ మృతదేహం రాత్రి 8.30 గంటలకు కూడా లభ్యం కాకపోవడంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నాసిరకం నిర్మాణాలు చేస్తూ అక్రమ భవన నిర్మాణం యజామనులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా అక్రమ భవన నిర్మాణాలకు సహకరించిన అధికారులపై కూడా జిల్లా అధికారులు చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.





# సిరిపురం నరేంద్ర స్వామి ఆలయంలో చోరీ

**- హుండీ పగలగొట్టి నగదుతో పాటు అమ్మవారి వెండి కిరీటం అపహరణ**





**మధిర మార్చి 27 ప్రభాతవార్త :**

మధిర మండలం సిరిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజ నరేంద్ర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయ అర్చకులు రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం ఆలయాన్ని తెరిచేందుకు రాగా ఆలయం గేట్లకు వేసి ఉన్న తాళాలు పగలగొట్టబడి ఉన్నాయని, ఉండి కాలాన్ని పగలగొట్టి దానిలో ఉన్న నగదును జరిగినట్లు, అలాగే అమ్మవారి కి ఉన్న వెండి కిరీటాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించకపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు. అలాగే ఆలయంలో ఉన్న సిసి కెమెరాల హార్డ్ డిస్క్ ను కూడా అపహరణకు గురైనట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఈవో జగన్మోహన్ రావు తో పాటు ఉన్నతాధికారులకు, మధిర రూరల్ పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేయడం జరిగినట్లు రామకృష్ణ తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో ఆలయానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అర్చకులు వద్ద హుండీతోపాటు ఆలయంలో భద్రపరిచిన ఆభరణాల విషయాన్నీ ఇతర వస్తువుల విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్చకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా కాగా గత కొంతకాలంగా మధిర సర్కిల్ పరిధిలో చిన్న చిన్న చోరీలు ద్విచక్ర వాహనాల అపహరణ వంటి కేసులు నమోదవుతున్న క్రమంలో సుదీర్ఘకాలం తర్వాత తిరిగి ఆలయాలలో చోరీ జరగడం ఇదే కావడం గమనించాల్సిన అంశం. సిరిపురం రాజరాజ నరేంద్ర స్వామి ఆలయంలో జరిగిన చోరీపై సీఐడీ మధు తోపాటు వైరా ఏసిపి రెహమాన్ నేతృత్వంలో ఈ అంశంలో ప్రత్యేక దృష్టి సారించి నిందితులను పట్టుకున్న విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాకుకు గురై లక్ష విలువ గల ఎద్దు మృతి

**కారేపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**



పత్తి చేలో మేతమేస్తుండగా సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ శాఖకు గురై లక్ష రూపాయలు విలువ గల ఎద్దు మృతి చెందిన ఘటన సింగరేణి మండలం సూర్య తండా గ్రామంలోచోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం సూర్య తండా పంచాయతీ చంద్రలగుడెం గ్రామానికి అజ్మీర రామ్మకు చెందిన ఎద్దు సూర్య తండ గ్రామానికి చెందిన బానోత్ రెడ్డి కి చెందిన పత్తి చేలో మధ్యాహ్నం సమయంలో మేత మేస్తున్న క్రమంలో ఆ చేలో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కిందకు ఉండటంతో పాటు తీగలు వేలాడుతున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ శాఖకు గురై అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి విద్యుత్ శాఖకు గురైనట్టు ధ్రువీకరణ పత్రం కూడా రైతుకు అందజేశారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో లక్ష రూపాయలు విలువచేసే ఎద్దు చనిపోయిందని దీనికి సంబంధించి అధికారులు బాధిత నిరుపేద రైతుకు నష్టపరిహారం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూర్య తండా గ్రామానికి చెందిన జరపల హచ్చు కోరుతున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి



**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మోతే గ్రామానికి చెందిన నైనరాపు సాగర్ (30) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు,కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన గురువారం కరకగూడెం మండలంలో చోటు చేసుకుంది. కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం నైనారపు సాగర్ ఆర్థిక ఇబ్బందులతో 9 వ తేదీన ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో గొడవ పడి ఆవేశంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి 108 వాహనంలో మణుగూరు వైద్యశాలకు తరలించారు.అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎం వైద్యశాలకు తరలించారు. ఇటీవల ఇంటికి తీసుకుని రాగా గురువారం మృతి చెందాడు. మృతుడు భార్య నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మాజీ సర్పంచ్లను అరెస్టు చేసిన పోలీసులు



**సత్తుపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గడచిన ప్రభుత్వంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని జేఏసీ పిలుపుమేరకు గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు ముందుస్తు చర్యల్లో భాగంగా తెల్లవారుజామునే సత్తుపల్లి మండలంలోని మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. గత ప్రభుత్వ కాలంలో ప్రతి గ్రామపంచాయతీలో లక్షలాది రూపాయల విలువైన వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి బిల్లులు కోసం ఎదురుచూస్తూ పలు ప్రాంతాల్లో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని ప్రస్తుతం మా బాధలు అర్థం చేసుకొని పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సర్పంచులు సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి మాజీ సర్పంచులు కంచర్ల రమాదేవి తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి దుగ్గిరాల వాణి వడ్డంగి విజయ్ దేశి రెడ్డి రంగారెడ్డి పూసి చిలకమ్మ బేతిని శ్రీనివాసరావు తదితర మాజీ సర్పంచులు ఉన్నారు. సాయంత్రం వీరిని వ్యక్తి గత పూసి కత్తు పై పోలీసులు విడుదల చేయటం జరిగింది.

## బొమ్మనపల్లి గ్రామ శివారులో వ్యక్తి మృతి

**టేకులపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:**



బొమ్మనపల్లి గ్రామ సమీపాన కారుకొండ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న జామయిల్ యార్డు వద్ద వత్సవాయి మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఏపి రాష్ట్రం వత్సవాయి మండలం, ఖమ్మంపాడు గ్రామానికి చెందిన బండి రామకృష్ణ (50) అనే వ్యక్తి టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామ పంచాయితీ పరిధి కారుకొండ క్రాస్ రోడ్ వద్ద జామయిల్ యార్డు వద్దకి గురువారం మధ్యాహ్నం వచ్చిన రామకృష్ణ కాసేపు పడుకొని ఒక్కసారిగా నాకు ఊపిరి ఆడట్లేదాని అంటూ కూర్చొని మళ్ళీ పడిపోయాడు, అంబులెన్సులో వచ్చిన వైద్య సిబ్బంది చనిపోయాడని తెలిపారు. మృతుడి వద్ద బట్టలు, టాబ్లెట్స్, సెల్ఫోన్ సహాయంతో అడ్రస్ గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. బాడీని కొత్తగూడెం మార్చురికి తరలించినట్లు తెలిపారు.

# గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

## -మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి -సీఐటీయూ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఏప్రిల్ 1,2 తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీవోకు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఆమె ఇచ్చిందని ఆ హామీ అమలు కోసం అనేక పోరాటాలు చేసినప్పటికీ 15 నెలలు కావస్తున్న అమలు చేయడం లేదని, ప్రతి నెల వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఫ్రీజింగ్ లో పెడుతూ నెలల తరబడి వేతనాలు ఇవ్వడం లేదని, టీఆర్ఎస్ ప్రభుత్వం కేటగిరి వారిగా పనులు ఉండేవని, ఆ పనులను రద్దు చేస్తూ అందరూ ఒకే పని చేయాలని జీవో నెంబర్ 51 ని మల్టీ పర్పస్ విధానం తీసుకొచ్చిందని, కారోబార్, బిల్ కలెక్టర్ ఎలక్ట్రిషన్ ఒక్కొక్కరికి ఒక్కొక్క బాధ్యత ఉండేదని. ఇప్పుడు అందరూ అన్నీ పనులు చేయాలని చెప్పి ఆ పనుల వల్ల అవగాహన లేకపోవడంతో అనేక మరణాలు జరుగుతున్నాయని



ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిర్లవారీగా పనులు ఇవ్వాలని, ప్రమాదకరమైనటువంటి జీవోను రద్దు చేయాలనిఅన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై ఏప్రిల్ ఒకటి రెండు తేదీలలో మండల కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి నరేష్ అధ్యక్షులు వెంకటేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్డీవో కి వినతి పత్రం అందించిన సిఐటియు బృందం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భవన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ నాయకత్వ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి అందుతున్న సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడి అనంతరం బాధిత ఉపేందర్ కామేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి భవన నిర్మాణ కార్మికులతో కలిసి భద్రాచలం ఆర్డీవో దామోదరరావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముదం శ్రీను లు మాట్లాడుతూ సంఘటన జరిగి 24 గంటలు గడిచిన సహాయక చర్యలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆరోపించారు. నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మించి కార్మికుల చావుకు కారణమైన సంబంధిత శ్రీపతి పై హత్య కేసుని నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. గడిచిన 24 గంటల నుండి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పెద్దల నుండి గాని అధికారుల నుండి గాని ఎటువంటి భరోసా లేకపోగా కనీసం బాధిత కుటుంబాలకు మంచినీళ్ల ఇచ్చిన నాధుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మిస్తుంటే చోద్యం చూసిన గ్రామపంచాయతీ కార్యదర్శి నీ వెంటనే విధుల నుండి తొలగించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి నాయకులు వై వి రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు అప్పారి రాము ఏ రత్నం చాట్ల శ్రీనివాసరావు భూపేందర్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు వీరస్వామి రాంబాబు రాముతోపాటు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఎల్‌టీపీ రాసుకున్న విధంగా సమస్యలను పరిష్కరించాలి

*సారపాక, ప్రభాతవార్త :*

ఐటిసిపిఎస్‌పిడి యూనిట్ భద్రాచలం పరిశ్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన స్కిల్ మాట్రిక్స్ స్కిల్, సెమిస్కిల్స్ సమస్యపై అర్హత కలిగిన కార్మికులందరికీ ఎల్‌టీపీ రాసుకున్న విధంగా యాజమాన్యం ఇవ్వాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు. ఈ సమస్య పరిష్కారమయ్యేంతవరకు దశల వారి పోరాటాలు వివిధ రూపాలలో మరియు కాంట్రాక్ట్ కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపడతామని, కాంట్రాక్టు కార్మికుల తరపున యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్ గౌరవ సలహాదారుడు తన్నీరు వెంకటేశ్వర్లు .స్వామి గౌడ్ .ఏఐటీయూసీకాంట్రాక్ట్ కార్మిక నాయకులు అధ్యక్షులు బల్లెం నాగయ్య .ప్రధాన కార్యదర్శి జె హి ర్ పా షా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్ .కాంటాక్ట్ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కుప్పకూలినభవన నిర్మాణం ప్రాంతాన్ని సందర్శించిన కొత్వాల

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలంలో బుధవారం కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. గురువారం భద్రాచలంలోని భవనం కుప్పకూలిన ప్రాంతాన్ని, మృతులను వెలికితీసే రెస్క్యూ ఆపరేషన్ ను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సహాయకచర్యల్లో జిల్లా కలెక్టర్ జితేష్ జు పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమైవున్నదన్నారు. ఆచూకీ లభ్యం కానీ ఉపేందర్ కోసం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నదని, త్వరతగతిన ఆచూకీ తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎవ్వరూ అధైర్యపడవద్దని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు మాజీ శ్రీగిరి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.






# బార్ అసోసియేషన్ భద్రాచలం ప్రెసిడెంట్‌గా కోట దేవదానం

## -ప్రశాంతంగా ముగిసిన భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికలు

*భద్రాచలంటౌన్, మార్చి 27, ప్రభాతవార్త :*



ఎన్నికలలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యాయి. మొదటగా ప్రెసిడెంట్ పదవికి కోటా దేవదానం 51 ఓట్లు సంపాదించి గెలుపొందారు. శ్రీ చైతన్యకు 44 ఓట్లు రాగా, వైస్ ప్రెసిడెంట్ పి.తిరుమలరావు 37 ఓట్లు సున్నం రమేష్ 40, ఎస్.సతీష్ 16 ఓట్లు,నోటా 1 ఓటు, జనరల్ సెక్రెటరీ పి.శ్రీనివాసవారి 54 ఓట్లు, కే.నవీన్ కుమార్ 40, నోటాకు ఒక ఓటు జాయింట్ సెక్రెటరీ బి.శారద 47, టి.లలిత 45, నాట్కు మూడు ఓట్లు ట్రెజరర్ పి.నాగరాజు 49, ఎస్ మల్లేష్ 45, నోటా కి ఒకటి, లైబ్రరీ సెక్రెటరీ సిహెచ్ హనుమంతరావు 53, నాగేంద్రబాబు 40, నోటా కి రెండు ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్‌గా బి.రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లేడీస్ రిప్రజెంటేటివ్‌గా ఎం.తరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు సజావుగా జరిపించి సజావుగా ప్రక్రియ పూర్తిచేసిన ఎన్నికల అధికారి కొడాలి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, సహకరించిన విజ్జగిరి రవితేజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అష్టలక్ష్మి యాగం నిర్వహించిన స్వామీకు,సహకరించిన వారికి సన్మానం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణానికి సమీపంలో గల ఉష్ణ గుండాల వద్ద ఈ నెల 12 నుండి 23వ తేదీ వరకు అష్టలక్ష్మి యాగాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన సందర్భంగా లోక కళ్యాణార్థం నిర్వహించినటువంటి కార్యక్రమంలో శ్రీశ్రీ పీతాంబరం రఘునాథచార్య స్వామికు పట్టణ ప్రముఖుడు గాదె మాధవరెడ్డి, పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ వరలక్ష్మీలు గురువారం సన్మానించారు. యాగానికి సహకరించినందుకు గాను మాధవరెడ్డి, విజయలక్ష్మిలను స్వామిజీ పెరుమాళ్ శాంతినగర్‌లో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో అష్టలక్ష్మి దేవాలయానికి కూడా తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని, దేవాలయం అతి త్వరలో నిర్మాణాన్ని స్వామీజీ చేపట్టాలని ఆకాంక్షి ంచారు.

# చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి జైలుశిక్ష,జరిమానా

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

చెల్లని చెక్కు కేసులో ఒక వ్యక్తిని జైలు శిక్ష, జరిమానా పడింది. వివరాలలోకి వెళితే భద్రాచలంకు చెందిన పోతురాజు రామారావు అనే వ్యక్తి వద్ద నుంచి అశ్వాపురంకు చెందిన చిద్దిరాల గోవర్ధన్ అనే వ్యక్తి చెక్కును హామీ పెట్టి రూ.8లక్షలు అప్పు తీసుకోగా, పోతురాజు రామారావు డబ్బు కోసం ఆ చెక్కును పట్టుకుని బ్యాంకుకు వెళ్లగా బ్యాంకు అధికారులు చెల్లదని బధులిచ్చారు. ఈ తరుణంలో జనవరి 18,2013న లాయర్ ఎం.వి.రమణారావు, దన్నన రాముల ద్వారా కోర్టును ఆశ్రయించగా జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ ముద్దాయి చిద్దిరాల గోవర్ధన్‌కు రూ.8లక్షల నష్టపరిహారం, 1 సంవత్సరం జైలు శిక్షను విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:**

యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 1,84,502 మెట్రిక్ టన్నుల కాగా అందులో సన్నరకం 99,729 మెట్రిక్ టన్నులు మరియు దొడ్డు రకం ధాన్యం వస్తుందనే అంచనాతో 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ధాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లపైనా




చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చినప్పుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లలో రైతులకు తెలియజేసే విధంగా ఎం ఎస్ పి వివరాలు, నాణ్యత ప్రమాణాలు అధికారులను సంప్రదించవలసిన వివరాలు తెలియపరచాలి. సన్న వడ్ల కౌంటర్ మరియు దొడ్డు వడ్ల కౌంటర్ బ్యానర్లను ప్రదర్శించాలి. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు మంత్ర ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే కొనుగోలు పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ పూర్తి చేసేటప్పుడు రైతు కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనిఅధికారులకు సూచించారు.సీఎంఆర్ 2024-25 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఆర్డీఒ విద్యాచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిద్ , వ్యవసాయ అధికారి బాబురావు, జిసిసి మేనేజర్ విజయకుమార్, తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్తగూడెం సహకార సంఘం అద్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - సొసైటీ ఛైర్మన్ మండె వీరహన్మంతరావు

**కొత్తగూడెం టౌన్, మార్చి 27 - ప్రభాతవార్త:**

త్వరలో కొత్తగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని సొసైటీ ఛైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. హౌసింగ్ బోర్డులో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం కార్యలయంలో సంఘ అధ్యక్షులు మండె వీరహనుమంతరావు అధ్యక్షతన మహజన సభ సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సందర్భంగా కొత్తగూడెం సొసైటి ఛైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడతూ... 2005 లో కొత్తగూడెం సహకార సంఘం రూ.2 కోట్ల రూపాయలు నష్టంలో ఉన్నది, కాని నేడు కొత్తగూడెం సంఘం నష్టం ను అధిగమించి సుమారు రూ 25 లక్షల రూపాయలు లాభంలో ఉన్నదని, కొత్తగూడెం సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన ప్రతి రైతులకు, సంఘ పాలకవర్గ సభ్యులు దన్యవాదములు తెలియజేస్తూ, కొత్తగూడెం సంఘం ద్వార 3129 మంది రైతులకు సుమారు రూ.13 కోట్ల రూపాయలు రుణాలు అందించామని అలాగే 2 కోట్ల 80 లక్షలరూపాయల విలువగల ఎరువులను రైతులకు ఎంఆర్‌పీ ధరలకు ఈ ఆర్థిక సంవత్సరంలో అందించటం జరిగినది అని, సుమారు 26 లక్షలరూపాయలు విలువగల విత్తనాలు సబ్సిడిపై రైతులకు అందించినాము అని తెలియజేసారు అలాగే ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సన్నరకం ధాన్యంనకు ప్రతి క్వింటాకు రూ 500/ బోనస్ పధకం క్రింద 1242 మంది రైతులకు గాను సుమారు 3 కోట్ల 66 లక్షలరూపాయల బోనస నిధులను రైతుల ఖాతలో జమచేయటం జరిగినది అని



తెలియజేసారు. అలాగే ఈ మహజన సభ సమావేశంలో సంఘాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పునర్విభజన చేయుటకు తీర్మానం చేసినాము అని అలాగే త్వరలో కొత్తగూడెం సహకార సంఘం ద్వార ప్రభుత్వ మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయుటకు గాను రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు అలాగే యాసంగి వరి ధన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు బండి అమృత రావు, గుగులోతు చందర్, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వర రావు, కర్నాటకపు రాంచందర్ రావు, కంటెం సత్యనారాయ, తిలీద మాజీ ఛైర్మన్ భూక్య రాంబాబు, రైతులు పొదిల యాలాద్రి, మాలోతు రాంనాధం, మాలోతు భీముడుమ్ బొడా రాములు, బానొతు శంకర్, కట్టా సంతోష్, మన్నే వెంకటేశ్వర్లు తదితర రైతులు పాల్గొన్నారు.

# మెండు రాజమల్లుకు ఘన సన్మానం

**కొత్తగూడెం లీగల్, మార్చి 27 - ప్రభాతవార్త:**

హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మెండు రాజమల్లు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా కొత్తగూడెంలో బాధ్యతలు స్వీకరించారు. ఐ. ఎల్. పి. ఎ.రాష్ట్ర బాధ్యులు మారపాక రమేష్ కుమార్,టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ యుగంధర్ నాయుడు మెండు రాజమల్లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎల్. పి. ఎ. నాయకులు చిన్నికృష్ణలు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన జే.వి.ఆర్. ఓసి 2 ప్రాజెక్ట్

**రుద్రంపూర్, మార్చి 27 - ప్రభాతవార్త:**



2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని జేవీఆర్ఓసీ2 ప్రాజెక్టు అధిగమించిందని ఏరియా జీఎం శాలెంరాజు చెప్పారు.కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్. ఓసి 2 ప్రాజెక్టుకు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా 05 రోజులు మిగిలి ఉండగానే బుధవారం నాటికి సాధించడం జరిగింది.ఇది సింగరేణి చరిత్రలోనే 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఏకైక ఉపరితల ప్రాజెక్టుగా సరికొత్త రికార్డును నెలకొల్పిందన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ...గత మూడు ఆర్థిక సంవత్సరాలలో వరుసగా జే.వి.ఆర్. ఓసి 2 ప్రాజెక్ట్‌కు నిర్దేశిస్తున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అనగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 100 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 110.68 లక్షల టన్నులు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులను సాధించి తనకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను తానే అధిగమిస్తూ సరికొత్త రికార్డులను నెలకొల్పుతూ రికార్డ్ స్థాయిలో రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేస్తుందన్నారు.ఈ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం దిశ నిర్దేశాలతో, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.

# నర్సింగ్ కాలేజ్ భవనాన్ని పరిశీలిస్తున్న డైరెక్టర్

**కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:**



మెయిన్ హాస్పిటల్ లోని నూతన నర్సింగ్ కళాశాల బిల్డింగ్‌ను సింగరేణి డైరెక్టర్ (పి పి) పా కే.వెంకటేశ్వర్లు సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని, సింగరేణి మెయిన్ హాస్పిటల్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ విశేషాలను, నర్సింగ్ కళాశాల యొక్క వివరాలను సంబంధిత అధికారులతో చర్చించి నర్సింగ్ కళాశాలలో గల వసతులను, నర్సింగ్ కోర్సుల వివరాలు తెలుసుకొని నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణిలో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగు పర్చడానికి అన్ని విధాలా మన సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పి పి)తో పాటు సిఎంఓ పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవితా నాయుడు, ఏసిఎంఓ ఎం.ఉష, డిప్యూ.సిఎంఓ జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలే, నర్సింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులకు న్యాయం చెయ్యాలి: పొనిశెట్టి

## - 6 వ దశ నిర్మాణ కార్మికులు చేస్తున్న దీక్ష కు మద్దతు తెలిపిన బీజేపీ పార్టీ

**పాల్వంచ టౌన్, మార్చి 27 - ప్రభాతవార్త:**

పాల్వంచ కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లోదీక్ష చేస్తున్న 6 వ దశ నిర్మాణ కార్మికులను ఉద్దేశించి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గతం లో 6 వ దశ నిర్మాణం లో కీలక పాత్ర పోషించిన కార్మికులకు నిర్మాణం అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి మాటతప్పిన జెన్కో యాజమాన్యం అని గత ప్రభుత్వం కూడ ఈ కార్మికులకు న్యాయం చేస్తామని మాటలు చెప్పిందే తప్ప వీరికి ఎటువంటి న్యాయం చెయ్యలేదని అన్నారు నిర్మాణం లో ఎటువంటి సంబంధం లేని వారికీ ఆర్టిజన్ పోస్టు ఇచ్చినారు కానీ నిర్మాణం లో ప్రాణాలకు తెగించి కష్టబడ్డ వారికీ మాత్రం న్యాయం జరగలేదని అన్నారు ఇన్ని సంవత్సరాల నుండి 6 వ దశ కార్మికులు వారి ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం బాధాకరం అని అన్నారు ఇప్పడి కైనా తక్షణమే ప్రభుత్వం జెన్కో యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి వారికీ న్యాయం చెయ్యాలి అని కోరుతున్నాము



లేని యడల ఈ కార్మికులు చేసే పోరాటానికి బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలియచేసినారు ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,ఎస్టీ మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ మరియు 6 వ దశ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వాంకుడోత్ హాథిరామ్,బి మురళి ,రెహమాన్,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు




# భద్రాచలంలో కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణం ప్రాంతాన్ని సందర్శించిన కొత్వాల

**పాల్వంచ, మార్చి 27 - ప్రభాతవార్త:**



భద్రాచలంలో బుధవారం కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. గురువారం భద్రాచలంలోని భవనం కుప్పకూలిన ప్రాంతాన్ని, మృతులను వెలికితీసే రెస్క్యూ ఆపరేషన్ ను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సహాయక చర్యల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమైవున్నదన్నారు. ఆచూకీ లభ్యం కానీ ఉపేందర్ కోసం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నదని, త్వరతగతిన ఆచూకీ తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎవ్వరూ అధైర్యపడవద్దని కొత్వాల తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్‌ను సన్మానించిన బీఎంఎస్ నేతలు

**కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:**



సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్) డైరెక్టర్ (పా)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును కు బి.ఏం.ఎస్ కార్యకర్తల ఘన సన్మానించారు. అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ బి.ఏం.ఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు, సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్) అండ్ డైరెక్టర్ (పా) సారథ్యంలో సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. వేలంలో పాల్గొని కొత్త గనుల కేటాయింపులు చేయడం ద్వారా ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడంతో పాటు, కార్మికుల రక్షణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు మరియు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి. రాంసింగ్, జీవి. కృష్ణా రెడ్డి, బాలకృష్ణ, రాజేందర్, రవీందర్, లక్ష్మణ్, మోహన్ రావు, నాగేశ్వరరావు, అల్లి ప్రకాష్, సత్యనారాయణ, చంద్రశేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:**

ప్రపంచం రోజు రోజుకి డిజిటల్ యుగంగా మారుతున్నా తరుణంలో, విద్యుత్ వినియోగదారులందరు తమ విద్యుత్ బిల్లులను టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోగలరని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. నెల వారి విద్యుత్ బిల్లులు టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా చెల్లించడం చాలా సులభం, సురక్షితం, సౌకర్యవంతమన్నారు. ముందుగా తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లే స్టోర్ కి వెళ్లి టీజీఎన్పీడీసీఎల్ లైవ్ చేసి డౌన్లోడ్ చేసుకోవాలి. అనంతరం టీజీఎన్పీడీసీఎల్ యాప్ లోకి వెళ్లి వినియోగదారుని యూనిక్ సర్వీస్ నంబర్(గిలీద వ్ని) నమోదు చేసుకొని బిల్లు చెల్లించవచ్చని తెలిపారు. ఇలాప్రతి నెల జెనరేట్ అయ్యిన బిల్లు తాలుకు సమాచారం ఆటోమేటిక్ గా వస్తుంది. ఇది ఇంట్లోనే ఉండి కేవలం రెండునిమిషాల వ్యవధిలో చెల్లించవచ్చు. ఇలా నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లించడం వలన చెల్లించిన తాలూకు పూర్వ సమాచారం అందులో చూసుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 67,695 వినియోగదారులు తమ నెల వారి విద్యుత్ బిల్లులు టీజీఎన్పీడీసీఎల్ యాప్, థర్డ్ పార్టీ యాప్ లు అనగా (గూగుల్ పే, ఫోన్ పే, పే టియం) ద్వారా కూడా చెల్లిస్తున్నారని వివరించారు. వేసవి కాలం కనుక బయటికి వెళ్లకుండా క్యూ లైన్ లో నిలబడి ఉండకుండా సమయాన్ని ఆదా చేసుకుంటూ, సురక్షితంగా ఇంట్లో ఉంటూ చిటికెలో విద్యుత్ బిల్లులు చెల్లించండి అని కోరారు.

# దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, మార్చి 27 - ప్రభాతవార్త:**




పాల్వంచలో గురువారం జరిగిన పలు దశ దిన కర్మల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సంతాపం తెలిపారు.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ బండపల్లి వీరయ్య ఇటీవల మరణించారు. గురువారం జరిగిన దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.పాల్వంచ పట్టణ పరిధిలని సీతారాంపట్నం లో మెట్టు బసవా రెడ్డి, మెట్టు వీరా రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి ల తండ్రి దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, వై. వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, గంధం పెద్ద రామయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

## - 50 కేజీల బియ్యం వితరణ

**ఆళ్లపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోమర్కోడు పంచాయతీ లో జిన్నెలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమరం నర్సింహారావు గుండె పోటుతో మరణించడంతో దిశ దినకర్మలకు కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమరం నరసింహారావు అటాత్తుగా గుండెపోటుతో మరణించడం వలన కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఎంతో ఆప్యాయతగా పలకరించేవాడని విధి కరిణించడంతో ఆ కుటుంబానికి తీరని లోటు అయిందని వారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రామ నరసయ్య మాజీ ఎంపీపీ పడిగె సమ్మయ్య కొమరం ప్రభాకర్ సుతారి కృష్ణ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్‌లో చనిపోయిన వారికి రూ.50 లక్షలు పరిహారం అందించాలి



**జూలూరుపాడు, మార్చి 27 - ప్రభాతవార్త:**

భద్రాచలంలో బిల్డింగ్ కుప్పకూలి చనిపోయిన బిల్డింగ్ వర్కర్స్ కు 50 లక్షల నష్టపరిహారం అందించాలి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ఉపాధ్యక్షులు సిలివేరి నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... పొట్టకూటి కోసం జీవనం కొనసాగిస్తూ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గుడిమెట్ల సీతయ్య, నరసింహారావు, సురేష్ వెంకటేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డు వెరిఫికేషన్కు మొబైల్ యాప్ ద్వారా ట్రైనింగ్

## - హాజరైన జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్

బోనకల్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గల తాసిల్దార్ ఆఫీస్ నందు నూతన రేషన్ కార్డులు వెరిఫికేషన్ కొరకు మొబైల్ యాప్ ద్వారా ట్రైనింగ్ నిర్వహించబడింది ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయనున్న ద రిమెల ప్రజా పంపిణీ డీలర్ల ద్వారా నిర్వహించడానికి డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ కిరణ్, చెకింగ్ ఇన్స్పెక్టర్ మెచ్చు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్, సిఎస్ మధిర, మండల ఆర్ ఐ లు. పౌర సరఫరాల ప్రజా పంపిణీ రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

మధిరరూరల్, మార్చి 27, ప్రభాతవార్త:



ముస్లిం ఐక్యసంఘం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు మధిరలోని రాయపట్నం రోడ్డులో ఉన్న షాదీఖానాలో గురువారం మధిరతోపాటు మండలంలోని 800మంది పేద ముస్లింలకు తహసీల్దార్ కె.రాంబాబు రంజాన్తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మౌలానా, షేక్.ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్యసంఘం తరపున మధిర నియోజకవర్గస్థాయిలో వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్లింలు విద్యా, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యసంఘ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనాబ్ హుస్సేన్, షేక్.మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్.నాగూల్మీరా, కమిటీ సభ్యులు జనాబ్ సయ్యద్ కరీం, జనాబ్ షేక్.గాలీబ్, మొహమ్మద్ జమీర్, జనాబ్ నజీమ్, సైదులు, హైదర్ జాకీర్, హుస్సేన్, మహబూబ్, సుబానీ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు

వేంసూర్, మార్చి 27, ప్రభాతవార్త:



ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించాలని,తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు కోరారు.నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్)స్థాపించిన తెలుగుదేశం పార్టీకి మరల తిరిగి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.గ్రామాలలో నిర్మించిన పార్టీ దిమ్మెలకు రంగులు వేయాలని,కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మి మీ గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : తాసిల్దార్ పూర్ణచందర్



బోనకల్, ప్రభాతవార్త:

తహసిల్దార్ ఆఫీస్ నందు ముస్లిం మత పెద్దలతో బోనకల్ తహసిల్దార్ పున్నం చందర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇస్తున్న ఇఫ్తార్ విందు విధి విధానాలను వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రేపు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో తాసిల్దార్ ముస్లిం మత పెద్దలకు రాష్ట్ర ప్రభుత్వం మన మండలానికి కేటాయించిన 50 వేల రూపాయల నగదును అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుఇవ్వడం చాలా సంతోషదాయకమని ,ఈ కార్యక్రమాన్ని సోదర భావంతో జరుపుకోవాలని ,ఇఫ్తార్ విందుమతసామర్థ్యానికి ప్రతీక అని కొనియాడారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ ముస్లింలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని , దీనికి నిధులు కేటాయించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క హాజరుకావాలని సంఘం పక్షాన , వారి వ్యక్తిగత సహాయకులు ద్వారా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని అదేవిధంగా మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ,అన్ని పార్టీల మండల ప్రతినిధులు , ప్రజా ప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సభ్యులు చాంద్ పాషా, జానీ మియా ,దస్తగిరి, మదర్సాహెబ్ ,బాబు, గఫూర్ ,మోలాలి తదితరులు పాల్గొన్నారు.

# మధిర బార్ అధ్యక్షుడిగా భోజట్ల పుల్లారావు





మధిర మార్చి 27 ప్రభాతవార్త :

మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మూడోసారి సీనియర్ న్యాయవాది బోజడ్ల పుల్లారావు ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన పోలింగ్ లో పోలైన మొత్తం 31ఓట్లు గాను 19 ఓట్లను సాధించి భోజట్ల పుల్లారావు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రత్యర్థిగా బరిలో నిలిచిన సీనియర్ న్యాయవాది పల్లపోతుల కృష్ణారావుకు 12 ఓట్లు వచ్చినట్లు బార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన వెంకటరావు తెలియజేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా జింకల రమేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులతోపాటు ఇతర కమిటీ సభ్యులను బారాసోసియేషన్ న్యాయవాదులు అభినందించారు.




# నవోదయ పరీక్షల్లో శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థి ప్రభంజనం.

చింతకాని ప్రభాతవార్త మార్చి 27 :



ఖమ్మం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థి మంచి ఫలితాము సాధించడం జరిగిందని శ్రీ గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి తెలిపారు..మండల పరిధిలో అనంతసాగర్ గ్రామానికి చెందిన ధూమాల నిశాంత్ అనే విద్యార్థి ఖమ్మం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం జరిగింది. ఒక గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో చదువుతూ నవోదయ విద్యాలయం లో సీటు కోసం కోచింగ్ తీసుకొని డిస్టిక్ లెవెల్ లో 3 వ ర్యాంకును(72/80) బ్ణీ ్ౖష్ర వ్ని.3596800 ఈ విద్యార్థి సాధించడం జరిగిందన్నారు బాగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను అవరోధించగలరని దానికి నిదర్శనమే ఈ దుమాల నిశాంత్ అని ప్రశంసించటం జరిగింది. ఈ కార్యక్రమంలో , సుధాకర్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ రామారావు వైస్ ప్రిన్సిపల్ తిరుపతిరావు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని దుమాల నిశాంత్ ని అభినందించడం జరిగింది.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

## - మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి

## - సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, ప్రభాతవార్త :

మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని, మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ముష్టికుంట్ల గ్రామంలో ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావులతో కలిసి ఆయన కల్లాల్లో ఎండబోసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటికే మిరప పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్య చేసుకుటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు ఇప్పటికీ బోనస్ ఇవ్వడంలో ప్రభ్నుత్వ విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, రైతులు బొడ్డుపల్లి రామారావు, , రైతులు బొడ్డుపల్లి సత్యం, బాబురావు తదితరులున్నారు.



# సర్వాంగ సుందరంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన గిరిజన మ్యూజియం పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయటం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సాయంత్రం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో రూపుదిద్దుకున్న పెయింటింగ్ చిత్రాలను, కళాఖండాలను, వెదురుతో తయారుచేసిన వివిధ కళారూపాలను, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, గిరిజన వంటకాలకు తయారుచేస్తున్న స్టాల్స్ ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమినాడు ప్రారంభించడానికి సన్నాహాలు చేసినందున మ్యూజియంలోపల అన్ని పెయింటింగ్ చిత్రాలు, గిరిజన తెగలకు సంబంధించిన



దేవతామూర్తులను ప్రతిష్టించడం జరిగిందని అలాగే ఒకటి రెండు పెయింటింగ్ చిత్రాలు తప్ప అన్ని పనులు పూర్తి అయిపోయాయని, ఈ ఆదివారం లోపల మిగిలిన పనులు కూడా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అన్నారు. గోరు బంజారా సాంప్రదాయానికి సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఏమైనా ఉంటే వెంటనే వేయించాలని, పనులన్నీ పూర్తి కాగానే మ్యూజియం చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలను సదరం చేయించాలని, చిన్నారుల కొరకు ఏర్పాటుచేసిన బోటింగ్ చెరువులో అందమైన పూల మొక్కలు మరియు చిన్న చిన్న చేపల పెయింటింగ్ చిత్రాలు వేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎమ్ఓ రమణయ్య, ఎస్ ఓ భాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీఓ పవర్ వేణు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన భవనంలో నష్టపోయిన బాధితులకు తగిన పరిష్కారం చేయాలి

**-కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**

**-బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ప్రభుత్వాన్ని రకాలుగా ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50 లక్షల పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి మధ్యలో అధికారులు ఆపివేయమని నోటీసులు ఇచ్చిన అడ్డదారిలో భవన నిర్మాణం చేపట్టిన శ్రీపతి శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు, నోటీసులు ఇచ్చినప్పటికీ అధికార పార్టీ మంత్రుల అనుచరుల అండదండలతో యదేచ్ఛగా భవన



నిర్మాణం సాగిస్తున్నారని, ఈ ప్రమాదానికి కారణం ఎవరు బాధ్యత వహించాలని అన్నారు.. అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా అనుమతులు రద్దు చేసిన పనులు నిలిపి వేయడంలో అధికార యంత్రాంగం కూడా విఫలమైందని ఆరోపించారు.. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, సరైన నష్టపరిహారం అందించే వరకు



బాధితుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, గుంజా ఏడుకొండలు, కాసిపోయిన మోహన్ రావు, ఇమంది నాగేశ్వరరావు, నాగరాజు, తాండ్ర ప్రసాద్, డానియల్ ప్రదీప్, గోసుల శ్రీనివాసరావు, బద్ది బాబి, కీసర యువరాజు, తూతిక ప్రకాష్ ,మహిళా నాయకులు పూజల లక్ష్మి శ్రీ, స్రవంతి, ప్రియాంక తదితరులు ఉన్నారు.

# ప్రమాదంపై తగిన విచారణ జరిపించాలి

**-బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి**

**-ఒక్కొక్క కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆరంతస్తుల భవన కూలిపోయి అత్యంత విషాధకర సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టమని, ఈ ప్రమాదంపై ప్రభుత్వం తగిన విచారణ జరిపించి కారకులపై తగిన చర్యలు తీసుకుని, ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. భద్రాచలం పట్టణంలోని బోనాలవారి వీధిలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం కుప్పకూలిన ప్రదేశాన్ని గురువారం సిపిఐ ప్రతినిధి బృంధం పరిశీలించింది, అనంతరం బాధిత కుటుంబాల వారిని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో




నిబంధనలకు విరుద్ధంగా ఇంత పెద్ద భవనం నిర్మాణ మవుతుంటే అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా ఉండటం సరైంది కాదన్నారు. నిర్మాణానికి అనుమతి ఇచ్చింది ఎవరని, నాణ్యతా ప్రమాణాలు పాటించారా లేదా అని చూసింది ఎవరో అన్నారు. నిర్మాణానికి సంబంధించి అధికారులు నోటీసులు అందించినప్పటికీ సదరు నిర్మాణ దారుడు లెక్కచేయకుండా పనులు చేసుకుంటూ పోయాడనే వార్తలు వస్తున్నాయని, జరిగిన సంఘటన పై ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శిథిలాల క్రింద నిలిగిపోయి మృతి చెందిన కార్మిక కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా భవన నిర్మాణదారుని నుండి కూడా పరిహారం ఇప్పించాలని చెప్పారు. కేసులు పెట్టి ఊరుకుంటే సరిపోదని, కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వారి తరుపు సిపిఐ పోరాడుతుందన్నారు. అనంతరం సంఘటనా స్థలంలో ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాషా మాట్లాడారు. బాధిత కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని, ఇంత పెద్ద ప్రమాదానికి కారుకులైన వారిపై చట్ట పరమైన చర్యలుతీసుకుని మృతి చెంది కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి రవికుమార్, కంచర్ల జమలయ్య భూక్య శ్రీను ఎస్వీఎస్ నాయుడు మా రెడ్డి శివాజీ ఏపూరి వెంకటేశ్వరరావు కంభం మెట్టు శ్రీనివాస్, రామారావు శోభన్ సాయిరాం సాయి శివ మహేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కి టీజేఎఫ్ ధన్యవాదాలు

**జర్నలిస్టుల గొంతు పార్లమెంట్ లో వినిపించినందుకు కృతజ్ఞతలు**

**టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) వినతి మేరకు జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

ఖమ్మం మార్చి27, ప్రభాతవార్త

జర్నలిస్టుల రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఈనెల 21న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కి వినతి అందజేసిన నేపథ్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాసుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించినందుకు టి యు డబ్ల్యూ జె టి జె ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, చిర్రా రవి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లో రైల్వే పాసులను కేంద్రం రద్దు చేయడం కూడా ఒకటిని, గతంలో జర్నలిస్టులకు రైల్వే ప్రయాణం చేసినప్పుడు 50!! రాయితీతో టికెట్ సదుపాయం కల్పించారని, కేంద్ర లో బీజేపీ అధికారంలోకి వచ్చాక అనేక రాయితీలను ఎత్తివేసినట్టుగానే జర్నలిస్టుల రైల్వే రాయితీ కూడా తొలగించారని, కరోనా సమయంలో రాయితీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు చెప్పుకొచ్చిన కేంద్రం... ఆ తర్వాత పూర్తిస్థాయిలో జర్నలిస్టులకు ఇచ్చే రాయితీ పాసులను నిలిపివేసిందని రవిచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. ఈనెల 21వ తేదీన పూర్తి వివరాలను టీజేఎఫ్ లెటర్ హెడ్ మీద రాసి , ఎంపీ రవిచంద్ర కి మెయిల్ ద్వారా పంపడంతో టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నుంచి ఎంపీ రవిచంద్ర కి ఫోన్ చేసి జర్నలిస్టుల రాయితీ అంశాన్ని వివరించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్లో జర్నలిస్టుల అంశాన్ని ప్రస్తావించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీతారామ నీళ్లు ఇల్లందుకు రాకుండా అన్యాయం చేశారు

**-అసెంబ్లీలో ఎమ్మెల్యే కోరం**

ఇల్లెందుఅర్బన్, మార్చి 27, ప్రభాతవార్త:



సీతారామ ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గానికి రాకుండా అన్యాయం చేశారని ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. అసలు రోళ్లపాడు ప్రాజెక్ట్ కట్టేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అయినప్పటికీ సీతారామ ప్రాజెక్టు నీళ్లు రాక తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 2016లో గత సీఎం కేసీఆర్ ఇల్లందు నియోజకవర్గ పరిధిలో రోళ్లపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ కు సీతారామ ప్రాజెక్టు నీళ్ల అందించి ఇల్లెందు నియోజకవర్గంలో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేద్దామని ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ కాలువ చీమలపాడు మీదుగా రోళ్లపాడుకు రావాల్సి ఉండే. కానీ దానిని జూలూరుపాడు వద్ద ప్రాజెక్టు నీళ్లు రోళ్లపాడుకు రాకుండా రూటు మార్చి మైదాన ప్రాంతానికి తీసుకెళ్లారని తెలిపారు. దానివల్ల గిరిజన ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన ప్రభుత్వం రోళ్లపాడులో రిజర్వాయర్ నిర్వహించి సీతారామ ప్రాజెక్టు నీళ్లు రోళ్లపాడుకు అందించేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# నేడు రాహుల్ లో కిడ్స్ ఫెస్ట్

చర్ల : మార్చి 27,( ప్రభాతవార్త ) :




రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకులు డా, డిన్ కుమార్ కుమార్ దేవభక్తుని రాహుల్ జ్ఞాపకార్ధం పాఠశాలలో ప్రతి సంవత్సరం రాహుల్ పేరిట క్విడ్స్ ఫెస్ట్ ఘనంగా నిర్వహిస్తారు. నేడు పాఠశాలలో జరిగే కిడ్స్ ఫెస్ట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుచే నృత్యాలు జాతీయ నాయకుల వేశదారణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హజరై కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్మరాజు తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఖమ్మం నగరంలో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన కలెక్టర్**



**ఖమ్మం, మార్చి 27, ప్రభాతవార్త**

వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని, విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డి.డి. మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు నరేష్, జగదీష్, విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్, తదితరులు ఉన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్**



## ఇఫ్తార్ విందుకు హాజరైన జిల్లా కలెక్టర్

**ఖమ్మం మార్చి27, ప్రభాతవార్త:**



గురువారం ఖమ్మం విడివోస్ కాలనీలోని టీఎన్జీవోస్ భవన్ లో ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు, ముస్లిం మైనార్టీ సోదరులు, అన్ని ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి నమాజ్ ఆచరించారు.

## ఈ ఏడాది పోటెత్తిన మిర్చి



**రైతులను అప్పుల పాలు చేసిన ధరల తగ్గుదల**
**మార్కెట్ ఆదాయం మాత్రం రూ . 30 కోట్లు**
**ఇప్పటికే 22 లక్షల 82 వేల బస్తాలు వచ్చాయి**
**గత ఏడాది కంటే 5 లక్షల 87 బస్తాలు అధికం**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

ఈ సంవత్సరం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఎండుమిర్చి వెల్లువ లా పోటెత్తింది... కానీ ధరలు మాత్రం మిర్చి రైతులను అప్పుల పాలు చేశాయి... గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఐదు లక్షల 87 వేల మిర్చి బస్తాలు అధికంగా వచ్చాయి.... ఈ సంవత్సరం 22 లక్షల 82 వేల మిర్చి బస్తాలు రాగా,... గత సంవత్సరం, 16 లక్షల 95 వేల బస్తాలు మాత్రమే వచ్చాయి ... గత ఏడాది మిర్చి క్వింటాకి 22 వేల నుంచి 24 వేల వరకు రైతుకు ధర లభించింది... ఈ సంవత్సరం క్వింటాకు 13 వేల నుంచి 15 వేల లోపే ధర పలికింది... అందుకే రైతు అప్పుల పాలయ్యాడు... కాగా ఈ సంవత్సరం మార్కెట్ ఆదాయం 30 కోట్లు రూపాయలు వచ్చింది.

ఈ సంవత్సరం మిర్చి రైతులు పంట పెట్టుబడి కూడా పూర్తిగా రాక అప్పుల పాలయ్యారని చెప్పవచ్చు. మిర్చి ధర సీజన్ ప్రారంభంలో క్వింటాకు 14 వేల నుంచి 15 వేల వరకు పలకగా, ఆ తర్వాత రాను రాను ఆ ధరలు 14 వేల దిగువకు పతనమయ్యాయి. ప్రస్తుతం 13 400 మాత్రమే పలుకుతున్నాయి. దీంతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సంవత్సరం ఒక్క ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మిర్చి మార్కెట్ లో జరిగిన క్రయ, విక్రయాలను పరిశీలిస్తే, ఖమ్మం మార్కెట్ కు మిర్చి రికార్డు స్థాయిలో వచ్చింది. కొన్ని సందర్భాల్లో ఒక్క రోజుకు లక్ష బస్తాల మిర్చి మార్కెట్ కు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం నుంచి మార్చి 26వ తేదీ వరకు ఒక ఖమ్మం మార్కెట్ కు వచ్చిన మిర్చి 22 లక్షల 82 వేల బస్తాలు. ఇంకా దాదాపు ఏప్రిల్ 15 వ తేదీ వరకు కూడా మార్కెట్ కు మిర్చి వచ్చే అవకాశం ఉంది .అయితే రోజురోజుకు మార్కెట్కు వచ్చే బస్తాల సంఖ్య తగ్గిపోతుంది. ఇది ఇలా ఉంటే గత సంవత్సరం ఖమ్మం మిర్చి మార్కెట్ కు 16 లక్షల 95 వేల బస్తాలు మాత్రమే వచ్చాయి. అంటే ఈ సంవత్సరం గత సంవత్సరంతో పోల్చుకుంటే 5 లక్షల 87 వేల మిర్చి బస్తాలు అదనంగా వచ్చాయి. గత సంవత్సరం మిర్చి మార్కెట్కు మిర్చి తక్కువగా వచ్చినప్పటికీ రైతులకు గిట్టుబాటు ధరలు లభించినట్లు రైతులు పేర్కొంటున్నారు. క్వింటాకు 22 వేల నుంచి 25 వేల రూపాయల వరకు ధర లభించడం వల్ల దిగుబడులు తగ్గినప్పటికీ నష్టం లేకుండా ఎంతో కొంత లాభం చేకూరింది. కానీ ఈ సంవత్సరం విదేశాలకు ఎగుమతులు లేక, పతనమైన ధరలు పెరగలేదు. రైతు సంఘాలు ఐక్య కార్యాచరణ ప్రకటించి ,ధర్నాలు ఆందోళనలు చేసినప్పటికీ , కనీస ధరగా క్వింటాకు 14 వేలకు తగ్గకుండా నిలకడగా ఉంచేందుకే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ , అధికారులు నానా ప్రయాసలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మిర్చి ధర 13,400 మాత్రమే పలుకుతుంది. అది కూడా నంబర్ వన్ సరుకు మాత్రమే ఈ ధర లభిస్తుండగా, ఆ తరువాత 12000, 11000 , తొమ్మిది వేలకు కూడా రైతులు తమ సరుకును విక్రయించుకునే పరిస్థితులు నెలకొన్నాయి..... ఊరటనిస్తున్న వడ్డీ లేని రుణాలు... ఇదిలా ఉంటే గిట్టుబాటు ధర లేనందున కొంతమంది రైతులు తమ మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో పెట్టుకుంటున్నారు. అలా ఉంచిన మిర్చి రైతులు తమ పెట్టుబడులకు సంబంధించి తక్షణ అవసరం తీర్చుకునేందుకు రైతులకు మార్కెట్ కమిటీ ఇస్తున్న వడ్డీ లేని రుణాలు బాగా ఉపయోగపడుతున్నాయి. ఆరు నెలల పాటు వడ్డీ లేని రుణం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇస్తోంది . మిర్చి బస్తాకు 2000 చొప్పున ఇప్పటివరకు పది లక్షల రూపాయలు రుణాలు కింద మార్కెట్ ద్వారా ఇచ్చారు. రైతులు కోల్డ్ స్టోరేజీలో స్టాక్ పెట్టుకున్న మిర్చి బస్తాలపై బస్తాకు 2000 చొప్పున మార్కెట్ కమిటీ రుణంగా ఇస్తోంది . మిర్చి బస్తాలనే హామీగా పెట్టుకుని ఈ రుణాలను రైతులకు అందిస్తున్నారు . ఇంకా రైతులకు ఇచ్చేందుకు మొత్తం మార్కెట్ 5 కోట్ల రూపాయలు బడ్జెట్ ను కేటాయించినట్లు మార్కెట్ కమిటీచైర్మన్ చైర్మన్ ఎలగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ ప్రభాతవార్తకు తెలిపారు...... మార్కెట్ ఆదాయం 30 కోట్ల రూపాయలు... ఈ సంవత్సరం 30 కోట్ల రూపాయలు ఆదాయం రావాలని లక్ష ్యంగా నిర్దేశించగా ,ఆ లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో 30 కోట్ల రూపాయలు ఆదాయం మార్కెట్ ఫీజులతో పాటు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఒక చెక్పోస్ట్ ద్వారా ఆదాయం సమకూరిందని తెలిపారు. గత సంవత్సరం 27 కోట్ల రూపాయలు మార్కెట్కు ఆదాయం రాగా ,ఈ సంవత్సరం లక్ష్యాన్ని పూర్తి చేశామని ఆయన తెలిపారు. మొత్తం మీద పెద్ద ఎత్తున రికార్డు స్థాయిలో మిర్చి బస్తాలు మార్కెట్ కు వచ్చినప్పటికీ, మార్కెట్కు భారీగా ఆదాయం వచ్చినప్పటికీ, ఈ ఏడు మిర్చి రైతులు మాత్రమే ధరలు లేక నష్టపోయారని చెప్పవచ్చు.

## పండ్ల దుకాణదారులకు జరిమానా

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 27 ప్రభాతవార్త**



ఖమ్మం కార్పొరేషన్ సిబ్బంది కల్వొడ్డు పండ్ల దుకాన దారులకు శుక్రవారం జరిమానా విధించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య ,సిబ్బంది శానిటరీ ఇన్స్పెక్టర్లు శి. వెంకటేశ్వర్లు,రీ మల్లయ్య,వి ఎల్లస్వామి,భీమయ్య మరియు శానిటరీ జావాన్లు కాల్వొడ్డు జూబ్లికబ్ సమీపం లో గల పండ్ల దూకాన దారులు ,తమ పండ్లా వ్యర్థాలను పండ్ల కోట్ల సమీపంలో డంప్ చేయడమే కాకుండా సింగిల్ యూజుడ్ ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వాడుతుండటం తో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ గారి ఆదేశాలతో దాడులు నిర్వహించి 10 కేజీ ల ప్లాస్టిక్ ను సీజ్ చేసి 8000 .రూపాయల జరిమానా విధించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ.. సింగిల్ యుజుడ్ ప్లాస్టిక్ వాడే దూకాణ యజమానులకు జరిమానా విధించటమే కాకుండా మున్సిపల్ ్ట్ర ప్రకారం కేసులు పెడతా మన్నారు. .ఐనా వినకుంటే షాపులు షిజ్ చేయటమం ఖాయమన్నారు. దుఖాన దారులు ,చిల్లవ్యాపరులు,,వీధి వ్యాపారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# పినపాక ఏజెన్సీలో ఎత్తి పోతల పథకాలు ఏర్పాటు చేయాలి

**- మణుగూరు, పినపాక మండలాల్లో సాగునీటి వనరుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి**

**- అసెంబ్లీలో పినపాక ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి27 ః

పినపాక నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని, పినపాక, మణుగూరు మండలాల్లో గోదావరి ఉన్నప్పటికీ సాగు నీరు లభ్యత తక్కువగా ఉందని, ముఖ్యంగా మణుగూరు, పినపాక మండలాల్లో సాగునీటి వనరుల అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని అసెంబ్లీలో ప్రస్తావించినట్లు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. పినపాక మండలంలో చింతలబయ్యారం, భూపతిరావుపేట, ఐలాపురం, పోట్లపల్లి గ్రామాల్లో, మణుగూరు మండలంలో అన్నారం గ్రామంలో, కరకగూడెం మండలంలో పుల్లతోగు, పడిగాపురం, రేగళ్ల గ్రామాల్లో, అల్లపల్లి, గుండాల మండలాల్లో కిన్నెరసాని, జల్లెరు, మల్లన్న, ఏడు మెలికలవాగులపై ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా మణుగూరు మండలంలో కురిసే వర్షాలకు ప్రతి సంవత్సరం కట్టువాగు, మొట్లవాగు, కోడిపుంజుల వాగులు పొంగి ఇండ్లలోకి వరద నీరు వస్తుందని, ఇందుకు ప్రధానం కారణం వాగుల్లో సిల్ట్‌పేరుకుపోవడమే అని, ప్రత్యేకంగా వాగుల్లో సిల్ట్ తొలగించి వాగులకు రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలనే తదితర డిమాండ్లను ఎమ్మెల్యే పాయం అసెంబ్లీలో ప్రస్తావించినట్లు తెలిపారు.

# రోడ్లమీద లారీలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**




మణుగూరు, ప్రభాతవార్త, మార్చి27 ః

రోడ్లపై లారీలను పార్కింగ్ చేసి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో సింగరేణి, బీటీపీఎస్ అధికారులు, కోల్‌ట్రాన్స్‌పోర్టు, లారీఓనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీటీపీఎస్ గేటు నుంచి 400మీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా లారీలు పార్కింగ్ చేయకుండా ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటుచేయాలన్నారు. లేనిపక్షంలో కేసులు నమోదుచేస్తామన్నారు. రాజుపేట క్రాస్‌రోడ్ వద్ద నుంచి సింగరేణి బొగ్గులారీలు రోడ్లపై నిలివేయవద్దన్నారు. ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాల్లోనే లారీలను నిలపాలని, ఎట్టిపరిస్థితుల్లో రోడ్లపై లారీలు నిలిపి ఉంచవద్దన్నారు. మణుగూరులో ఇసుకరీచ్‌ల నుంచి లారీలు వెలుతున్నందున ప్రజలకు, వాహనాలకు ఇబ్బందులు కలగకుండా లారీలను రోడ్లపై పార్కింగ్ చేయకుండా పోలీసులకు సహరించాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పార్కింగ్ స్థలాల్లోనే లారీలను నిలపాలని, రోడ్లపై లారీలు నిలిపివేస్తే చట్టరీత్య తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్, సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, అసోసియేషన్ల సభ్యులు, బీటీపీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యం వెలికి తీసేందుకు టెక్నికల్ ఫేస్ట్

**- ఘనంగా అకిట్స్ ప్రజ్ఞాన్ 2కె25**

**- స్కిట్లతో ఆకట్టుకున్న జబర్దస్త్ టీమ్**

**- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**



కొత్తగూడెం టౌన్, మార్చి 27 – ప్రభాతవార్త:

విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు టెక్నికల్ ఫేస్ట్ ఎంత గానో దోహదపడతాయని చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం నాడు ఆకిట్స్ ప్రజ్ఞాన్ టూ కే 25 రెండు రోజుల నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫేస్ట్,వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రెండు రోజులు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, షార్ట్ ఫిలిమ్స్, ప్రాజెక్ట్ ఎక్స్పో టెక్నికల్ క్విజ్ కార్యక్రమాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఆఖరి రోజు కార్యక్రమానికి కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రిన్సిపాల్ దయాకర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జబర్దస్త్ భాస్కర్, ఫైమా, నరేష్ లు చేసిన స్కిట్ లు విద్యార్థుల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్కిట్ ల పట్ల విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిమిక్రి రమేష్ పాడిన సందేశాత్మక పాటలు, మిమిక్రి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ తమ కళాశాల ద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తామని వారికి రానున్న రోజుల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మట్టిలో దాగున్న మాణిక్యాలు బయటకు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, సైదయ్య, కన్వీనర్ శ్రీకాంత్,డీన్ అకాడమిక్స్ బాబురావు,లకపతి,కో కన్వీనర్ మునీర్, కృష్ణ మోహన్,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జెట్టి శ్రీనివాస్,హెచ్వోడీలు రవికిరణ్,వినోద్, సురేష్, అంబికా తదితరులు పాల్గొన్నారు.

# లెప్రోసీ సర్వే



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి27 ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని అన్నిగ్రామాల్లో లెప్రోసీ సర్వే నిర్వహిస్తున్నట్లు ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు కోరారు. ఆయన గురువారం మండలంలోని అశోక్‌నగర్, మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శ్‌నగర్ గ్రామాల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సర్వే 14రోజులపాటు అన్నిగ్రామాల్లో ఉదయం 6గంటల నుంచి 9గంటలవరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లెప్రోసీ మోడల్ ఆఫీసర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రవీణ్ ప్రగడాల ప్రమాద మృతి పట్ల దర్యాప్తు చేయాలి

**-మణుగూరులోయునైటెడ్ క్రిస్టియన్ అసోషియేషన్ ర్యాలీ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి27 ః




దైవజనులు,మతోన్మాదుల పాలిట సింహస్వప్నం ప్రవీణ్ ప్రగడాల మృతికి సంతాపంగా, కొవ్వూరు నుంచి రాజమండ్రి వెళ్తున్న ఆయనను కొట్టి చంపి రోడ్డు యాక్సిడెంట్‌గా చిత్రీకరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రభుత్వవారు సరైన దర్యాప్తు జరిపి నిందితులను కఠనంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణంలో మండల యునైటెడ్ క్రిస్టియన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత ప్రవీణ్ ప్రగడాల మృతికి సంతాపం కొవ్వొత్తులు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల యునైటెడ్ క్రిస్టియన్ అసోషియేషన ప్రెసిడెంట్‌బి. విజ్ఞానరావు, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్, సెక్రటరీ జేమ్స్,జాయింట్ సెక్రటరీ శామ్యూల్, ట్రెజరర్ నెహెమ్యా అసోసిఏషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డిపోమేనేజర్

**- మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ శ్యాంసుందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి27 ః



ఈ నెల 28న సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు డయల్‌యువర్ డిపో మేనేజర్ ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ శ్యాంసుందర్ గురువారం తెలిపారు. మణుగూరు ఆర్టీసీ డిపోపరిధిలోగల పినపాక, కరకగూడెం, అశ్వాపురం, మణుగూరు మండలాల్లోని గ్రామాల ప్రజలు 9959225963 నెంబర్ ఫోన్‌చేసి బస్సుల రాకపోకలపై తగు సూచనలు, సలహాలు ఇవ్వగలరని ఆయన తెలిపారు.

# మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బద్దం శ్రీనివాసరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి27 ః



మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బద్దం శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం మణుగూరు బార్‌అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించగా ఈ ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షులుగా బద్దం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా దాసరి కవిత, జనరల్ సెక్రెటరీగా చిర్రా రవికుమార్‌లు గెలుపొందినట్లు ఎన్నికల అధికారి కె.వీరమధుసూదన్ తెలిపారు.

# నిరుపేదలకు పాత గృహోపకరాలల పంపిణీ

**మధిరరూరల్, మార్చి 27, ప్రభాతవార్త:**




జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పిలుపు మేరకు దయగల గోడ- ఖమ్మం హెడ్‌క్వార్టర్ హాస్పిటల్‌లో మన ఇంటిలో అదనపు వస్తువులు మరొకరికి ఉపయోగం అనే కార్యక్రమంలో భాగంగా మధిరలోని ఆజాద్‌రోడ్డులో ప్రముఖసంఘ సేవకులు, ఆరోగ్య పర్యవేక్షకులు లంకా కొండయ్య బృందం హెల్పింగ్ హోమ్ పేరుతో దాతల నుంచి సేకరించిన పాత సామాన్లను గురువారం డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ చేతులమీదుగా మీనవోలు, మధిర, రాయపట్నం గ్రామాల్లోని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో వాడి పక్కన ఉంచిన పాత సామాన్లను నిరుపేదలకు అందించేందుకు సేకరించిన లంకా కొండయ్య బృందాన్ని అభినందించారు. ఇలాంటి మహాపుణ్యకార్యాన్ని ప్రతి ఒక్కరూ చేసి మానవత్వం చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు పారుపల్లి వెంకటేశ్వరరావు, రామభక్త సీతయ్య కళాపరిషత్ నిర్వాహకుడు బాబ్లా, లంకా పౌండేషన్ వలంటీర్లు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందుఇచ్చిన డాక్టర్ మట్ట

**సత్తుపల్లి మార్చ్ 27 ప్రభాతవార్త :**



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నిష్టతో నెలరోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులకు ముందస్తుగా గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఇఫ్తార్ ఇచ్చారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని జామ మసీదులో ముస్లిం సోదరులతో కలిసి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండగ సందర్భంగా ముందుస్తుగా డాక్టర్ మట్టా దయానంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు డిసిసిబి డైరెక్టర్ చల్లగొల్ల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గాది చెన్నారావు చల్లగుల్ల నరసింహారావు మొరిశెట్టి సాంబశివరావు గుప్తా తోట సుజలా రాణి జామే మసీద్ బాధ్యులు గ్రాండ్ మోలాలి కమల్ పాషా ఫయాజ్ తదితర ముస్లిం సోదరులుహాజరైన వారిలో ఉన్నారు.

# మంత్రి పొన్నంకు సమస్యలు వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

**సత్తుపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గం లో ఉన్నటువంటి వివిధ రకాల సమస్యలను వెనుకబడినశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువారం వివరించారు. అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలు సందర్భంగాచివరి రోజున అసెంబ్లీలో నియోజకవర్గంలో నెలకొన్న వివిధ రకాల సమస్యలు పలు అభివృద్ధి కార్యక్రమాలపై నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి కోరడం జరిగింది. ఆమెతోపాటు మహిళా ఎమ్మెల్యేలు పర్ణికరెడ్డి యశస్విని రెడ్డి ఉన్నారు.

# మార్చి 28న మోటార్ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయండి

**ఇల్లెందు అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త:**



ఇల్లందులో జరుగు ఐఎఫ్టియు అనుబంధ రాష్ట్ర మోటార్ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఇల్లందు ఐ ఎఫ్ టి యు ఆఫీసులో ఎల్. ధనంజయ్ అధ్యక్షతన మోటార్ వర్కర్స్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ మరియు తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ 1991 సంవత్సరంలో బయ్యారం మండలంలో ఏర్పడిన మోటార్ వర్కర్స్ యూనియన్ అంచెలంచెలుగా ఎదిగి జిల్లాస్థాయిగా ఎదిగి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బయ్యారం, ఇల్లందు, కొత్తగూడెం, మణుగూరు, తదితర ప్రాంతాల్లో బాడీ బండ్లు ,టిప్పర్లు, ట్రాక్టర్లు, పై పనిచేస్తున్న మోటార్ కార్మికుల సమస్యలపై వేతన పెంపుదలపై కోల్డ్ ట్రాన్స్పోర్ట్ లో ఎనిమిది గంటల పని, ఉద్యోగ భద్రతకై పోరాటాలు చేసి విజయాలు సాధించి రాష్ట్రస్థాయి యూనియన్ గా గుర్తింపు పొందింది. 2013లో చీలిన ఈ సంఘం రేపు జరగబోయే విలీన సభలో ఒకే సంఘంగా ఏర్పడి మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సంక్షేమ బోర్డు, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 వేలు, టిప్పర్ కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనం కార్మిక సమస్యలపై చర్చించుకుని భవిష్యత్తు ఆందోళనకు సిద్ధమవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి మల్లికార్జునరావు, ఎండి.రహీం తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమా

**ఇల్లందు టౌన్, మార్చి 27, ప్రభాతవార్త:**



ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కాంపెల్లి ఉమామహేశ్వరరావు గెలుపొందారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు గురువారం జరిగిన ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగగా కాంపెల్లి ఉమామహేశ్వరరావుకు 21 ఓట్లు, మాజీ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ 18 ఓట్లు, కలవల సుధాకర్ 7 ఓట్లు రాగా ఉమామామహేశ్వరరావు 3 ఓట్లతో విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా ఇద్దరు పోటీ పడగా కీర్తి కార్తీక్ కు 28 ఓట్లు రాగా, సువర్ణపాక సత్యనారాయణకు 18 ఓట్లు రాగా కార్తీక్ 10 ఓట్లతో, కోశాధికారిగా మూడు వినోద్ కు 28 ఓట్లు రాగా, సపవత్ బన్సీ లాల్ కు 18 ఓట్లు రాగా వినోద్ 10 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ఎన్. చెన్నకేశవ రావు, దంతాల ఆనంద్ లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ నూతన కార్యవర్గాన్ని గెలిపించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులను కలుపుకొని వెల్లి బెంచ్, బార్ కు అనుసంధానకర్తగా పని చేస్తూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. కాగా ఉపాధ్యక్షుడిగా ఎన్ కె. యండి. ఖాసీమ్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రామోజీ ఆక్రమించిన భూములను పేదలకు ఇవ్వాలి: సిపిఎం




**ఇల్లందు, మార్చి 27, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఆక్రమించిన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద గురువారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్ మాట్లాడారు. రామోజీ ఫిలిం సిటీ దగ్గర నాగన్ పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 700 మంది పేదలకు 2007వ, సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. కానీ ఆ భూమి మీదకు పేదలు వెళ్లకుండా చుట్టూ గోడ నిర్మించి అడ్డుకుంటున్నారన్నారు. గతంలో ఆ స్థలాల పైకి వెళ్ళిన 75 మంది పేదలపై అక్రమ కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పారన్నారు. అక్కడున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు గాని సమస్యని పరిష్కరించకుండా రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. సిపిఎం ఆధ్వర్యంలో 400 మంది లబ్ధిదారులను ఆ స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు నాయకులను, పేదలను పోలీసులు అరెస్టు చేశారన్నారు. తక్షణమే ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ ఫిలిం సిటీపై కేసు నమోదు చేసి, పేదలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరు కృష్ణ, మోహన్ రావు, సురేష్, రాజమోళి, వీరభద్రం, సంతోష, సుజాత తదితరులు ఉన్నారు.

# మెనూ పాటించాలి



**ఇల్లందు టౌన్, మార్చి 27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ప్రక్కన గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ ను కమిషనర్ తనిఖీ చేశారు. హాస్టల్ వాటర్ సప్లై, టాయిలెట్స్, రూంలను పరిశీంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సునీత, మున్సిపల్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు దమ్మపేట వారపు సంత వేలంపాట

దమ్మపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో ప్రతీ మంగళవారం జరుగు వారపు సంత నిర్వహణకు గాను నేడు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జరుగు ఈవేలంపాట స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు షరతులు ఏమనగా వేలంపాటలో పాల్గొనేవారు దమ్మపేట పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండకూడదని, ధరవాత్ సొమ్ము రూ.5వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, ప్రభుత్వం నిర్ణయించిన రూ.95వేల మద్దతు ధర నుండి వేలం ప్రారంభమౌతుందని అన్నారు. పాడుకున్న వ్యక్తి డిపాజిట్‌తో కలిపి 80శాతం సొమ్మును 24గంటలో పంచాయతీకి చెల్లించాలని, ఒకవేళ చెల్లించని యెడల డిపాజిట్ అమౌంట్ తిరిగి ఇవ్వబడదన్నారు. మిగిలిన 20శాతం వేలంపాట సొమ్మును అక్టోబర్ అక్టోబర్ 31లోపు చెల్లించాలన్నారు. 100శాతం సొమ్మును చెల్లించని వారిపై సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతీ మంగళవారం సంతలో పెట్టిన షాపుల నుండి నిర్ణయించిన షెడ్యూల్ ధరల ప్రారం రుసుము వసూలు చేసుకోవాలన్నారు. అధిక ధరలు వసూలు చేస్తే కౌలు రద్దుచేయడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొనవలసిందిగా పంచాయతీ అధికారులు తెలిపారు.

# మునగ తోటను ప్రారంభించిన డీఆర్‌డీవో

లక్ష్మీదేవిపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:



వాటర్ షెడ్ యాత్రలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్, వాటర్ షెడ్ సంయుక్తంగా కలిసి వాటర్ షెడ్ ఏరియాలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కంఠం వెంకన్న పొలంలో డి ఆర్ డి ఓ విద్యాచందన చేతుల మీదుగా మునగతోట నాలుగు ఎకరాలలో వేయించడం ప్రారంభించారు. వై. చిన్న నరసింహారావు పొలంలో ఫారం పాండ్ నందు శ్రమదానం చేయడం, కొత్త ఫారం పాండు కి భూమి పూజ చేయడం, గ్రామపంచాయతీ ఆఫీస్‌లో విప్ప వెలగా వేప మొదలగు చెట్లను వేయడము, తదుపరి వాటర్ షెడ్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టే పనుల వివరాలను తెలియజేయడము జరిగినది. ఆమె వెంట ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ కార్యదర్శి, వారసుడు పిఓ, ఈసీ ఏపీఓ,మరియు ఫారెస్ట్ ఎఫ్బిఓ మరియు డిస్టిక్ లెవెల్ ఆఫీసర్స్ ఎన్ఆర్ఈజీఎస్ స్టాఫ్ వాటర్ షెడ్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఆహ్వాన పత్రం ఆవిష్కరించిన షాబీర్ పాష

లక్ష్మీదేవిపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో తెలగ రామవరం గ్రామపంచాయతీలో హరిజనవాడలో నూతనంగా నిర్మించి వేంచేసి ఉన్న ముత్యాలమ్మ, బొడ్రాయి విగ్రహాల కొలువు ఏప్రిల్ 14, 15, 16, 17 ,నాలుగు రోజులు జరగబోవు కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె షాబీర్ పాష చేతుల మీదుగా ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ముత్యాలమ్మ, బొడ్రాయి కొలువులకు తప్పకుండా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాకటి బాబు, కందెరాములు, కాకటి శ్రీను, పోతురాజుల వెంకన్న, రెడ్డి పోగు నారాయణ, కాకటి సత్యం, కండె వెంకన్న, సాధం సారయ్య, బొమ్మెర కళ్యాణ్, నైనారపు సాగర్, తదితరులు ఉన్నారు.

# సాయినాధుడు కవితా మొగ్గలు పుస్తక ఆవిష్కరణ




అశ్వారావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త:

స్థానిక కవి, రచయిత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన శ్రీసాయినాధుడు పుస్తకావిష్కరణ స్థానిక షిరిడి సాయిబాబ మందిరంలో గురువారం జరిగింది. సాయిసేవా సమితి సభ్యులు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ నూతన లఘు కవిత ప్రక్రియ అయిన మొగ్గలులో సాయిబాబాను భక్తిపూర్వకంగా అక్షరీకరించి శతాధిక సాయి మొగ్గలను పూయించారని, సాయిబాబ సచ్చరితను అర్థవంతమైన భావాత్మకమైన అక్షరాలను రచించారని ఈ పుస్తకం సాయిబక్తులకు అపురూపమైన కానుక అని అన్నారు. రచయిత మాట్లాడుతూ సబ్ కా మాలిక్ ఏక్ హై అని నినదించిన సద్గురువు సాయినాధుని దివ్యతత్వాన్ని పదుగురికి పంచాలనే తలంపుతో శతాధిక సాయి మొగ్గలను రచించి పుస్తక రూపంలో తెచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన చిలకలగండి ముత్యాలమ్మ జాతర

## - మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరగనున్న జాతర నేపథ్యంలో దేవస్థాన కమిటి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం సుప్రభాత సేవ, విఘ్నేశ్వరపూజ, వ్రణ్యావాశవచనము, అభిషేకము, అలంకరణ, అఖండ దీపారాధన, చండీ పారాయణం, అర్చనలు, నివేదన, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. కాగా అమ్మవారు మొదటి రోజు భక్తులకు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మారం సతీష్ కుమార్

అశ్వారావుపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:



అశ్వారావుపేట పట్టణానికి చెందిన మారం సతీష్ కుమార్ దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం దమ్మపేట కోర్టు ప్రాంగణంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షునిగా మారం సతీష్‌కుమార్, ఉపాధ్యక్షునిగా ముప్పిడి శ్యామ్ సుధాకర్, కార్యదర్శిగా గొంది మురళీమోహన్‌లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.




# భవనం కూలి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి



దమ్మపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:

భద్రాచలంలో ఆరు అంతస్తుల భవనం కూలి చనిపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాస్‌లైన్, ఎఐయుకెఎస్ నాయకులు మాట్లాడుతూ భద్రాచలంలో భవనం కింద శిధిలాల కింద మరణించిన పడిశాల ఉపేందర్, కామేష్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని, సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, భక్తి ముసుగులో దండుకుంటున్న శ్రీపతిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము, ఎఐకెఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేట ఏరియా ఆసుపత్రికి అదనంగా వైద్య నిపుణుల నియామకం

## - విధుల్లో చేరిన నలుగురు వైద్యులు

అశ్వారావుపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి అదనంగా వైద్య నిపుణులను నియమించడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ రాధా రుక్మిణి పేర్కొన్నారు. గురువారం ఓ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా రోజు రోజుకి సేవలను విస్తరిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్న అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి ఇక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో, డిసిహెచ్ఎస్ రవి బాబు కృషితో నలుగురు స్పెషలిస్ట్ వైద్యులను తీసుకువచ్చారని అన్నారు. ఇందులో గైనకాలజిస్ట్ ఒకరు, మత్తు డాక్టర్ ఒకరు, పిల్లల డాక్టర్ ఒకరు, ఎముకుల డాక్టర్ ఒకరు ఉండగా వీరు స్థానిక వైద్యశాలలో విధుల్లో చేరారని, వీరు వైద్యశాలలో ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఆమె పేర్కొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

అశ్వారావుపేట అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త:



ముస్లిం సోదరులకు అతి పవిత్రమాసంగా చెప్పబడే రంజాన్ నెలలో కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరులకు మండల నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు గురువారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. మండల పరిధిలోని వినాయకపురం మసీదులో ముస్లిం మత గురువులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి వారితో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో సదర్ ఎస్‌కె సాజిద్, మహ్మద్, హఫీజ్, వలీపాషా తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు,రేషన్ కార్డులను మంజూరు చేయాలని తాసిల్దార్ కు మాస్ లైన్ వినతి



**కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలంలో పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలని, బోదకాలు బాధితులను వికలాంగులుగా గుర్తించాలని, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాల ని ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతామని ప్రభుత్వ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవా లని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామేపల్లి, కారేపల్లి సంయుక్త మండల కార్యదర్శులు ఎన్వి రాకేష్ గుమ్మడి సందీప్ డి మాండ్ చేశారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు గురువారం వినతి పత్రం అంద జేయడం జరిగింది.అనంతరం ఎన్ వి రాకేష్, గుమ్మడి సందీప్ ప్రసంగిస్తూ ఆర్థికంగా సామాజి కంగా గౌరవంగా బతికేందుకు చేయూతనిచ్చే ఆసరా పెన్షన్ల ను రాష్ట్ర ప్రభుత్వం 15 నెల లుగా పెంచకపోగా ఉన్న వాటి ని సుమారు రెండు లక్షలకు పైగా రద్దు చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచి ఇస్తామన్న పెన్షన్ కూడా ఇంత వరకు అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు బలమైన ము గ్గురు మంత్రులు ఉండి ఏం ప్ర యోజనం అని వారి ప్రశ్నించా రు.బడ్జెట్లో నిధులు పెంచకపోగా చేయుటకు ఇవ్వాల్సి న నిధులను ఇతర రంగాలకి మార్చి ఈ బాధితులకు అన్యాయం చేయటం ఏమిటని వారు ప్రశ్నించారు.మండలం లో బోదకాల బాధితులు ఎలాంటి ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నా రు.వారందరినీ వికలాంగులు గా గుర్తించి పెన్షన్ మంజూరు చేస్తామన్న హామీ గాలికి వదిలేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి పెన్షన్ దారులందరికి నూతన పెన్షన్లను,కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్పందించుకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల నాయకు లు చల్లా రాజు,పులకాని సత్తిరెడ్డి, వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి

### - మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

**కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :**



కామేపల్లి లో ఈనెల 29న ఉదయం 10 గంటలకు ఈజీఎస్ కార్యాలయం ఎదు రుగా మహిళా శక్తి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఐకేపీ స్త్రీ టీ స్టాల్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి గురువా రం తెలిపారు.10.30 గంటల కు రైతు వేదికలో కళ్యాణ ల క్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను లబ్ధిదారులకు పంపిణీ చే స్తారని తెలిపారు.అతిధిగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,అనుబంధ సం ఘాల నాయకులు,పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతి నిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయ కులు, కార్యకర్తలు, డ్వాక్రా స భ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన ఆసరా పెన్షన్లు,రేషన్ కార్డులను మంజూరు చేయాలి

### - తాసిల్దార్‌కు మాస్ లైన్ వినతి

**కారేపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**



మండలంలో పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని బోదకాలు బాధితులను వికలాంగులుగా గుర్తించాలని, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శులు గుమ్మడి సందీప్ ఎన్వి రాకేష్ డిమాండ్ చేశారు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ గురువారం కారేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పాషకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా గౌరవంగా బతికేందుకు చేయూతనిచ్చే ఆసరా పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం 15 నెలలుగా పెంచకపోగా ఉన్న వాటిని సుమారు రెండు లక్షలకు పైగా రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచి ఇస్తామన్న పెన్షన్ కూడా ఇంతవరకు అమలు చేయలేదన్నారు.ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉండగా బడ్జెట్లో నిధులు పెంచకపోగా చేయుటకు ఇవ్వాల్సి న నిధులను ఇతర రంగాలకి మార్చి ఈ బాధితులను అన్యాయం చేయటం ఏమిటని వారు ప్రశ్నించారు. మండలం బోదకాలు బాధితులకు ఎలాంటి ఉపాధి కల్పించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలిపారు. వీరందరినీ వికలాంగులుగా గుర్తించి పెన్షన్ మంజూరు చేస్తామన్న హామీ గాలికి వదిలేసారని ఆరోపించారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి పెన్షనర్ దారులందరికి నూతన పెన్షన్లను కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి వేములపల్లి వీరన్న కొయ్యల శ్రీను తాటి పాపారావు చల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.55 వేలు



**కారేపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో గల కోట మైసమ్మ తల్లి దేవాలయం నందు గురువారం భక్తులు కానుకలు సమర్పించిన హుండీ లెక్కించగా 55 వేల 463 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్మాణాధికారి వేణుగోపాలచార్యులు తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియ ఆలయ ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రత్నప్రభ ఈవో పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ విస్తృతంగా చర్యలు తీసుకుంటుందని ఈవో తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. అదేవిధంగా ఆలయ పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది పగడాల మోహనకృష్ణ పరస సాయికుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## నేడు కామేపల్లి సొసైటీలో మహాజన సభ

### - అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం

**కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :**




కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవర ణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మహాజన సభ స మావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు పుచ్చకా యల వీరభద్రం గురువారం తెలిపారు.సభలో 1 అక్టోబర్ 2024 నుండి ఈనెల 27 వర కు జమ ఖర్చులు ఆమోదిం చుట, రబీ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కామేపల్లి, కొత్తలింగాల సెంటర్లలో నిర్వహించుట, సంఘ వ్యాపార లావాదేవీలు సమీక్షించి ఎన్ పి ఏ తగ్గించుట పై సమీక్షించటం జరుగుతుంద న్నారు.అదే విధంగా అంచనా బడ్జెట్ ఆమోదించుట, సంఘం లో మరణించిన సభ్యుల వా రసులకు వారసత్వ హక్కు క ల్పించుట తదితర అంశాలను కూడా చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు.పాలకవ ర్గ సభ్యులు,రైతులు,అధికారు లు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రెండు ఎరువులు విత్తన విక్రయ కేంద్రాలు పంటల నమోదు తప్పని సరిగా చేసుకోవాలి

### - సొసైటీ గోడౌన్ తనిఖీ చేసిన జేడీఏ

**కారేపల్లి మార్చి 27 ప్రభాతవార్త :**



సింగరేణి మండల విస్తరణ అధికంగా ఉండడంతో రైతులకు అందుబాటులో మరో రెండు ఎరువులు విత్తన విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని రైతులు తప్పని సరిగా పంటల నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. గురువారం కారేపల్లి సొసైటీ ఎరువుల గోడౌన్‌ను జేడీఏ తనిఖీ చేశారు. యూరియా, డీఏపీ నిల్వలను పీవోఎస్(పాయింట్ ఆఫ్ సేల్స్) మిషన్ ఫిజికల్ స్టాక్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్త చేశారు. ఈసందర్భంగా జేడీఏ మాట్లాడుతూ పంటల నమోదు రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. తమ పంటలను ప్రభుత్వ రంగ సంస్థలకు అమ్మకానికి ఎంతో ఆన్‌లైన్ నమోదు అవసరమన్నారు. పంటల విస్తరణ అనుసరించి ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తుందన్నారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సొసైటీ కార్యదర్శికి సూచించారు. జేడీఏ వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, గోడౌన్ ఇంచార్జీ ముండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ పోటీలు

కల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త :



కల్లూరు మండల స్థాయి ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ సెక్షన్ లో భాగంగా గురువారం కల్లూరు మండలం నుండి ఖమ్మం జిల్లా విద్యాశాఖ వారు ఎంపిక చేసిన 12 పాఠశాలల్లో ప్రతి పాఠశాల నుండి నైపుణ్యము కలిగిన కరాటే ప్లేయర్స్ ను ఆహ్వానించి పోటీలు నిర్వహించి విజేతలకు మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా( జి.సి.డి.ఓ.) గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ లతో కలిసి హాజరయ్యారు. అలాగే కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో అధ్యక్షులుగా తొలి పలుకులు ఆశీర్వచనాలు అందించి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ అయిన తులసి, పత్తిపాటి నివేదిత గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మోడల్ అందించడం జరిగినది. ఈ పోటీలను విజయవంతం చేయటానికి వచ్చినటువంటి 120 మంది క్రీడాకారులకు 20 మంది కరాటే మాస్టర్లు వ్యాయామ ఉపాధ్యాయులందరూ కూడాను భోజన సౌకర్యం కల్పించారు. పసందైన భోజనాలను అందించిన వి.జి.ఎఫ్ ట్రస్ట్ విద్యార్థి గోబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ బయన్నగూడెం ఆళ్ల రంగారావు, నరసింహారావు, బాజిని వచ్చిన క్రీడాకారులందరూ కూడాను భోజనం వసతి ఏర్పాటు చేశారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు పిల్లలకు స్వీట్స్ అందించటం జరిగినది. ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి వచ్చినటువంటి క్రీడాకారులు అందరు కూడాను కల్లూరు మండల విద్యా శాఖ నందు మెడల్స్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను కల్లూరు మండల విద్యాశాఖ కల్లూరు మండల వ్యాయామ విద్యా విభాగ అధిపతులు వారి యొక్క సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నిర్వహణ కార్యదర్శి బోడ భీమా, ఫిజికల్ డైరెక్టర్ పసుపులేటి వీర రాఘవయ్య, ఫిజికల్ఎడ్యుకేషన్ టీచర్, పి డి, పి ఈ టి లు కే రాధాకృష్ణ, జీ రమాదేవి, తులసి, త్రివేణి, పద్మ, అప్పారావు, కరాటే మాస్టర్ రేపల్లె బాలకృష్ణ ,పవన్ కుమార్ విద్యార్థులతో పాటు మెంటర్ టీచర్స్ గా వచ్చినటువంటి ఉపాధ్యాయులందరు కూడాను కల్లూరు మండల వ్యాయామ విద్య పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం కూడాను కల్లూరు మండలం మినీ స్టేడియం ఇండోర్లో నిర్వహించడం జరిగినది ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు మండల శాఖ అధికారులు పాల్గొని ఈ పోటీలు నిర్వహించి విజయవంతం చేయటం జరిగినది. నైపుణ్యముగలకలిగిన క్రీడాకారులను ఎంపిక కూడా చేయటం జరిగినది.

## పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు

### - ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్

కల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త:

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్ కుమార్ అన్నారు. గురువారం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సికింద్రాబాద్ నందు పాస్టర్ ప్రవీణ్ పగడాల భౌతికాయాన్ని టియుసిపిఎ (టియుసిపిఎ) జనరల్ సెక్రెటరీ గోనే సాల్మన్ రాజుతో కలిసి సందర్శించి ఘన నివాళులర్పించారు. క్రైస్తవ సమాజం ఒక మంచి నాయకుని కోల్పోయిందని ఆయన మృతి క్రైస్తవ లోకాన్ని కలిచివేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. వారి మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి కనుక సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటికి తీయాలని కోరారు.



## 112 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించిన జేవిఆర్ఓసి

### - ఐ.ఎన్.టి.యుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

సత్తుపల్లి మార్చి 27 ప్రభాతవార్త :



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి లో 2024 25 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులను సాధించిన సందర్భంగా జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్స్ , పర్మినెంట్ ఉద్యోగులకు , కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ.ఎన్.టి.యు.సి ) తరపున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టియుసి బృందం గురువారం అభినందనలు తెలియజేశారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ సింగరేణి 11 ఏరియాలలో ఎక్కడా లేని విధంగా సత్తుపల్లి నుండి అత్యధిక ఉత్పత్తి సాధించి చరిత్ర సృష్టించిన జే.వి.ఆర్ ఓసి ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు ఐఎన్టియూసీ యూనియన్ ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య , సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షరీక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా.. !

కల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త:




గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లకు అధికారంలో వున్నప్పటి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఇచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదారాబాద్ వెళ్లకుండా ఖమ్మంజిల్లా కల్లూరు పట్టణ పోలీస్ లు మాజీసర్పంచ్ లను అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా గౌరవ మాజీ ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ లను శాంతియుత పోరాటానికి హైదారాబాద్ వెళ్లకుండా అరెస్టులు చేయించడం హేయమైన చర్య అని మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు నందిగం ప్రసాద్ అన్నారు.అరెస్టయిన వారిలో కప్పలబంధం గ్రామ మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్, బత్తులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శీలం పుల్లారెడ్డి, చండ్రుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, యజ్ఞనారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ,ఎర్ర బోయినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్ తదితరులు వున్నారు.




## రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు అందరికీ ఇవ్వాలి

### - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా



సత్తుపల్లి మార్చి 27 ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు ను, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే పేదలందరికీ అందించాలని సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు గురువారం సత్తుపల్లి లో ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటశ్రీను, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగనే అందరికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు , అన్నిరకాల పెన్షన్లు ఇస్తామని చెప్పి అధికారం వచ్చి15నెలలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాలు అమలచేయటం లో పూర్తిగా విఫలం ఐనదని వారు అన్నారు. అర్హత లేని వారికి పెన్షన్లు వస్తున్నాయని అర్హత ఉన్నవారికి రావడం లేదని ఈ సమస్య ప్రక్షాళన పేరుతో 175000 మంది పెన్షన్ రద్దు చేసింది గత ప్రభుత్వం లబ్ధిదారుల అర్హత వయసు 60 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలు పూజించి వృద్ధులకు వితంతువులకు 200 నుంచి 2016 వరకు దివ్యాంగులకు 500 నుండి 3016 వరకు పెంచి ఇస్తానన్న హామీ మూడు సంవత్సరాల తర్వాత ఎన్నికల ముందు హడావుడిగా అమలు చేసింది. అయినప్పటికీ ఎనిమిది లక్షల మంది పెన్షన్ పెండింగ్లో ఉన్నాయని మన సత్తుపల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం కలిపి 1054 పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే మంజూరు చేయాలని రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందే విధంగా చూడాలని ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండల నాయకులు ఒగ్గు నాగిరెడ్డి కండిమల్ల ప్రసాద్ సున్నం కృష్ణ సున్నం రాజారావు నెక్కొండ అలివేలు సురేష్ రామచంద్రరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## జే.వి.ఆర్ ఓల్డ్ సి.హెచ్.పి ఇన్చార్జిగా చంద్రమోళి

### - ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్



సత్తుపల్లి మార్చి 27 ప్రభాతవార్త:

సత్తుపల్లి సింగరేణి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఓల్డ్ సిహెచ్పి లో విధులు నిర్వహిస్తున్న ఉప్పల చంద్రమోళి ( చార్జ్ హ్యాండ్ , మెకానికల్ ) ఐఎన్టియుసి జె.వి.ఆర్ ఓసి ఓల్డ్ సిహెచ్పి ఇంచార్జిగా నియమిస్తూ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. సమిష్టి కృషితో ఉద్యోగులందరితో కలిసిమెలిసి ఉండి సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని రజాక్ కోరారు. చంద్రమోళి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జే.వి.ఆర్ ఓసి ఓల్డ్ సిహెచ్పి ఇంచార్జిగా నియమించుటకు సహకరించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , ఫిట్ సెక్రటరీ రామారావు మరియు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులకు , సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అని తెలియజేశారు.

## చేపల పెంపకంతో అధికలాభాలు.



*.కూసుమంచి, మార్చి 27 (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన గురువారం 3వ బ్యాచ్ విజయవంతంగా ముగిసింది. ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. మంగళగూడెంలో గల రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ (రాస్) లో పెంచతగ్గ వివిధ రకాల చేప జాతుల గురించి, వాటి పెంపకంలో పాటించవలసిన వివిధ రకాల మేళకువలను గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. వైరాలో గల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో గల ఎకో ఫ్రెండ్లీ ఫిష్ హేచరీలో చేప పిల్లల తయారీ, పాటించవలసిన మెళకువల గురించి అడిగి తెలుసుకున్నారు. విజయ్ కుమార్ కొరమేను ఫిష్ ఫార్మ్, హేచరీ, నేరెళ్లపల్లిక్షేత్రస్థాయిలో సందర్శించి కోరమీను బ్రీడింగు, పెంపకంలో చేపట్టవలసిన మెలకువలను రైతును అడిగి సంక్షి ప్తంగా తెలుసుకున్నారు.

### విద్యావికాస్ విద్యానికేతన్‌లో వార్షికోత్సవ వేడుకలు



*కూసుమంచి, మార్చి 27 (ప్రభాత వార్త):*

విద్యార్థులు విద్యతో పాటుగా అన్ని రంగాలలో రాణించాలని విద్యావికాస్ విధ్యానికేతన్ స్కూల్ ఛైర్మన్ ధరావత్ వెంకట్ అన్నారు. కూసుమంచిలోని స్కూల్ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టణాలకు ధీటుగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యావికాస్ విధ్యానికేతన్ స్కూల్ అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. సీనియర్ ప్రధానోపాధ్యాయురాలు సోనియా మేడమ్(కేరళ)ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ,వెనుకబడిన విద్యార్థులను సైతం బాగా చదివేలా ప్రోత్సహిస్తూ స్కూల్ కి మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు దార సోనియా మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చిన్న వయసు నుండే విద్యార్థులు చదువుతో పాటుగా క్రమశిక్షణ కలిగి ఉండాలని,ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ సమాజంలో ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో దార చంద్రశేఖర్,అధ్యాపక బృందం వెంకటరమణ, సుకన్య,సీజా డాన్,ఉషారాణి,నాగలక్ష్మి కృ,హసీనా,ఉష శ్రీ,సునీత,సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ సరైంది కాదు

*తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త*

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ హైద్రాబాద్ వెళుతున్న తల్లాడ మండలం గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావుని తల్లాడ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెళుతున్న కారును ఆపి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఆ బిల్లులను విడుదల చేయాలని

## దళితుల భూముల్లో గ్రానైట్ క్వారీయింగ్ పర్మీషన్‌ను రద్దు చేయండి



*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామం లోని సర్వే నెంబర్ 1099 నందు 18మంది దళితులకు చెందిన అసైన్డ్‌భూములను ఏకపక్షంగా అధికారులు గ్రానైట్ క్వారీయింగ్‌కు పర్మీషన్ ఇవ్వడంను వెంటనే రద్దు చేయాలని నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ కమిటి నాయకుల బృందం డిమాండ్ చేసారు. ఈ మేరకు మండల ఎమ్మార్పీఎస్ కమిటి ఆధ్వర్యంలో నాయకుల బృందం గురువారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావును కల్సి వినతిపత్రంను అందచేసారు. అలాగే, ఖమ్మం మైనింగ్ ఏడిని వారు కల్సి వినతిపత్రం అందచేసారు. అంతకు ముందు ఎమ్మార్పీఎస్ నాయకుల బృందం చెరువుమాధారం గ్రామం లోని దళితులకు చెందిన అసైన్డ్‌భూములను పరిశీలించారు. లబ్దిదారులైన దళితులను కల్సి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావుమాదిగ, పగిడికత్తుల వీరయ్యమాదిగ, మండల కమిటి అధ్యక్షుడు మాదాసు వెంకన్నమాదిగ, నాయకులు వడ్లమూడి ప్రసాదుమాదిగ, వడ్లమూడి రామచందర్‌మాదిగ, నందిగామ విద్యాసాగర్‌మాదిగ, సూరేపల్లి శ్రీనుమాదిగ, సూరపల్లి మల్లయ్యమాదిగ, వీహెచ్‌పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దిష్టిబొమ్మ దహనం

*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని హైదరాబాద్‌లో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఇక్కడపిఎస్సార్ సెంటర్ నందు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. పేదల భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటి యాజమాన్యం దౌర్జన్యాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఇతర సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని వారు నినాదాలు చేసారు. తొలుత స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి పిఎస్సార్ సెంటర్ వరకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, పెద్దిరాజు నర్సయ్య, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, బొడ్డు మధు, కేవి చారీ, పాపినేని వెంకటేశ్వర్లు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

### వన్ నేషన్, వన్ ఎలక్షన్ దేశాభివృద్ధికి ఎంతో కీలకం



*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*

వన్ నేషన్, వన్ ఎలక్షన్ దేశాభివృద్ధికి ఎంతో కీలకమని బిజెపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్, జిల్లా నాయకుడు హట్యానాయక్ వెల్లడించారు. గురువారం ఇక్కడ వన్ నేషన్, ఎన్ ఎలక్షన్ విధానం పై జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానం వలన దేశానికి, ప్రజలకు జరిగే మేలు గురించి ప్రజలకు చేరవేసేందుకు శ్రేణులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాగర్తి సుధాకర్,మన్నె కృష్ణారావు, అనంతు ఉపేందర్, భవనాసి దుర్గారావు, షేక్.పరీవుద్దీన్, గెల్లా చక్రపాణి, సూరేపల్లి జ్ఞానరత్నం, నున్నా వెంకటేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్, వెంకటరమణమ్మ, మన్నె రాధాకృష్ణ, సతీష్ , నాగరాజు, నాగాచారీ పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కల్సిన అంజనీ

*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*



డిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయం నందు గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్, ఏఐసిసి మెంబర్ మీనాక్షి నటరాజన్‌ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మర్యాద పూర్వకంగా కలిసారు. యువజన కాంగ్రెస్ తరపున చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించి చెప్పారు. అలాగే, ఈ కార్యక్రమంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బెంచ్‌లు వితరణ

*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*



రాజేశ్వరపురం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడి చిన్నారుల కోసం కోరమాండల్ మన గ్రోమోర్ సంస్థ రూ.3 లక్షలు వ్యయంతో తయారు చేయించిన స్కూల్ బెంచ్‌లు, చైర్‌లను గురువారం వితరణగా అందచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి కోరమాండల్ మన గ్రోమోర్ సంస్థ వరంగల్ జోన్ హెడ్,డిజిఎం సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో భారతదేశం కోసం విద్యా వాతావరణాన్ని మెరుగుపర్చడం మన గ్రోమోర్ సంస్థ లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఎంఇవో బి.చలపతిరావు, మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ, పాఠశాల హెడ్మాస్టర్ నాగేశ్వరరావు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పి.కృష్ణ, కార్పోరేట్ హెచ్ఆర్ మంజు, జోనల్ హెచ్ఆర్ ప్రదీప్‌కుమార్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ఏవి రాజేష్, ఏరియా మేనేజర్ రెహమాన్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ సురేష్, రిటైల్ ఏరియా కంట్రోలర్ వీరమల్, స్థానిక స్టోర్ మేనేజర్ కే.శ్రీరామ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఒక్క సిసికెమేరా వంద మంది పోలీసులతో సమానం

*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*



ఒక్క సిసికెమేరా వంద మంది పోలీసులతో సమాన మని ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. బుధవారం రాత్రి చెన్నారం గ్రామం నందు పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సిసికెమేరాల పైన అవగాహన కల్పించారు. సమాజంలో నేరాలు దొంగతనాలు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నందున నేరగాళ్ళను పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోందన్నారు. ఇటువంటి తరుణంలో సిసికెమేరాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం వలన నేరాలు అదుపు చేయడం సులభంగా ఉంటుందని ఆయన చెప్పారు. గ్రామంలో సిసికెమేరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు సైదులు, బట్టపోతుల కిరణ్, రచ్చ నర్సింహారావు, అవుట మధు, అర్వపల్లి బ్రహ్మయ్య, గంజికుంట్ల వెంకన్న, మస్తాన్, గుండా మధుసూదన్‌చౌదరి, శేషు, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

## 29న దుకాణాల అద్దె వేలం పాట

*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*

2025-26,2026-27 సంవత్సరంలకుమండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధీనంలో ఉన్న విడివో క్వార్టర్స్‌కు చెందిన మూడు దుకాణాలు, లక్ష్మీ మహిళా మండలి కాంప్లెక్స్‌కు చెందిన రెండు దుకాణాలను రెండేళ్ళ పాటు అద్దెలకు ఇచ్చేందుకు ఈ నెల 29వ తేదీ ఉదయం 11గంటలకు ప్రజా పరిషత్ కార్యాలయం నందు అద్దె వేలం పాట నిర్వహించనున్నట్లు ఎంపిడివో యం.యర్రయ్య తెలిపారు. అద్దె వేలం పాటలో పాల్గొనదల్చిన ఆసక్తి గల అభ్యర్థులు నియమ, నిభందనల కొరకు మండల పరిషత్ అభివృద్ది అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు
-స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు చేపట్టాలి
-నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
-సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్ కుమార్





**ఖమ్మం, మార్చి 27, ప్రభాత వార్త :**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షి ంచి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షి ంచి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 202223 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల మీద అవగాహన ఎంతో అవసరం



**రుద్రంపూర్, మార్చి 27 - ప్రభాతవార్త:**

పిల్లలు పెద్దలు అన్న బేధం లేకుండా చట్టాల మీద ముఖ్యంగా పోక్సో చట్టాల మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని షీ టీం ప్రత్యేక అధికారిణి రమాదేవి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ 12 వ వార్డు రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో జరిగిన అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ... గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు. మైనర్ బాలికలపై వారి ఇష్టంతో లేదా ఇష్టం లేకుండా ఏ పరిస్థితుల్లో మగవారి మీదే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితురాలు మైనర్ అయితే తల్లిదండ్రులు ఎలాంటి భయం లేకుండా పోలీసులను ఆశ్రయించాలని, వారి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి తెలియజేయబడవని తెలిపారు. టీచర్లు, తల్లిదండ్రులు తమ పిల్లలకు సమాజం లోని మంచి చెడుల గురించి అవగాహన కలిగించడం వల్ల నేరాలను అరికట్టేందుకు వీలు ఉంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్ లను జ్ఞాన సముపార్జన కోసం మాత్రమే వినియోగించాలి అని, చిన్ననాటి నుంచే వారికి నైతిక విలువలు కలిగి జీవించే లా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, రాజు, ప్రధాన అధ్యపకురాలు పర్వీన్ సుల్తానా, నీలా, లక్ష్మీప్రసన్న, నుసరత్, సల్మా, ఖాజా పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ
ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త మార్చి 27:**

తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా కేంద్రాలు, 898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4 పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్. 163 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు.పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి. సెంటర్ కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.